THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 101113 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd. No. H. 92

సంపుటి: 18 సంచిక: 301 ** హైద్రాబాద్, గురువారం, 18-11-1965 ** 4 పేజీలు 7 పైసలు

5, 7 శతాబ్దాలనాటి తాళపత్ర గ్రంథాలు

మాస్కో, నవంబరు 17

ఇటీవల తుర్క్‌మేనియాలో దొరికిన తాళపత్రగ్రంథాలు లెనింగ్రాడ్‌లోని ప్రాచ్యపరిశోధక సంస్థకు అందజేయబడ్డాయి. అవి ప్రాచీన ఖారిస్మ్ లిపిలో వ్రాయబడి వున్నాయి. వాటి మొదటి పేజీలను పునరుద్ధరించినతరువాత అవి సర్వస్తి వారిస్ నడిపిన బౌద్ధపాఠశాల శాలూకు నిబంధనలని తెలిసింది. బౌద్ధసన్యాసులు ఎలా ప్రవర్తించాలి మొదలయిన విషయాలు అందులో వివరించబడ్డాయి. ఆ వ్రాతప్రతులను పరిశీలించిన శాస్త్రజ్ఞులు, అవి 5వ, 7వ శతాబ్దాలవాటివని అభిప్రాయపడుతున్నారు. ఇంతవరకు ప్రపంచంలో ఎక్కడా అంతపాతకాలపు తాళపత్రాలు దొరకలేదు.

శాస్త్రితో చర్చలకు అయూబ్ అంగీకారం

మాస్కో, నవం 17: భారత ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రితో రష్యాకూ భారతానికి వెళ్ళి చర్చలు జరుపడానికి అయూబ్‌ఖాన్ అంగీకరించినట్లు భారతదేశానికి తెలుపబడిందనీ ఢిల్లీ జవాబుకయి రష్యా ఎదురు చూస్తున్నదనీ భారతార్థికమంత్రి శ్రీ టి. టి. కె. ఈరాత్రి వెల్లడించారు.

సమితిలో చైనా ప్రవేశానికి వైముఖ్యం

న్యూయార్క్, నవం 17: ఐక్యరాజ్యసమితి సర్వ ప్రతినిధి సభలో నేడు చైనా సభ్యత్వానికి సంబంధించిన తీర్మానానికి అనుకూలముగా 47, ప్రతికూలముగా 47 ఓట్లు వచ్చాయి. 20 రాజ్యాలు ఓటు చేయలేదు- మూడింట రెండువంతుల మెజార్టీ లేనందున తీర్మానం ఓడిపోయింది.

ఆంధ్రప్రదేశ్ 66-67 ప్రణాళికకై 79.25 కోట్లు అంచనా

కేంద్రంనుండి 50 కోట్లు సాయం: రాష్ట్రనిర్వహణలోనే సాగర్ ప్రాజెక్టుకు 8.5 కోట్లు

పాక్ ఆక్రమణలోని రాజస్థాన్ ప్రాంతాలస్వాధీనానికి భారత ప్రభుత్వ కృతనిశ్చయం

బంగారు బాండ్లవంటిపథకాలు విజయంకాకపోతే అదనపు పన్నులు విధించాల్సి వస్తుందని ప్రధాని

న్యూఢిల్లీ, నవంబర్ 17

యుద్ధవిరమణ అమలులోకి వచ్చిన పిమ్మట రాజస్థాన్ ప్రాంతంలో పాకిస్తాన్ ఆక్రమించుకున్న భారతభూభాగాన్ని తిరిగి స్వాధీన పరుచుకోడానికి భారత ప్రభుత్వం కృతనిశ్చయమై ఉన్నదనీ పాకిస్తాన్ తన హింసాద్వేష వైఖరులను వదులుకుంటే ఉపఖండంలో శాంతి చేకూరుతుందనీ ఈవేళ గవర్నర్ల సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు.

చైనాకూడా రెడ్ ప్రక్కదాడికి పంపిద్దమౌతున్నట్లు తోస్తున్నదంటూ ప్రధాని శ్రీ శాస్త్రి చైనాపాకిస్తానులు కలిసి దండెత్తినా దృఢనిర్ణయంతో పోరాడి నిరోధిస్తామన్నారు.

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడు గవర్నర్ల సమావేశాన్ని ప్రారంభించారు (ఆయన ప్రసంగం రెండో పేజీలో-చ॥) గవర్నర్ల సమావేశం [illegible] ప్రభుత్వముగా చైనికదాడి, రక్షణ పటిష్ఠత పరిశీలించాలి, ఉభయతుదేశాలమధ్య ఎదుర్కొంగల స్తోమత రక్షణశాఖకు ఉన్న విషయాన్ని రక్షణమంత్రి శ్రీ వై. బి. చ్యవన్ తమ ప్రసంగంలో వివరించారు. పౌరరక్షణరంగంలో గట్టి చర్యలు గైకొనాలని గవర్నర్లుశాసించారు. చేటి సమావేశంలో హోంమంత్రి శ్రీ జి. యల్. నందా. విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగు కూడా మాట్లాడారు. రేపటి సమావేశంలో గవర్నర్లు ఆర్థిక ఆహార పరిస్థితులని పరిశీలిస్తారు.

ప్రధాని శ్రీ శాస్త్రి తన కూ అయూబ్ ఖాన్‌కు మధ్య చర్చలు ఏర్పాటు చేసేందుకు రష్యా ప్రయత్నాన్ని ప్రస్తావించిన ఏనాటికయినా ఇండియా పాకిస్తానులు విభేదాలు వదులుకొని స్నేహరాజ్యాలుగా మనక తప్పదన్నారు. ఆహార పరిస్థితిని గురించి పేర్కొంటూ శ్రీ శాస్త్రి దేశంలో కొన్నిచోట్ల వర్షాలు కురవనందున పరిస్థితి మరింత దిగనాసిల్లి వచ్చునన్నారు.

బంగారుబాండ్లు, రక్షణ పొదుపు పథకాలు, ఇతర జాతీయార్థిక పథకాలకు ప్రజల తోడ్పాటును గవర్నర్లు సాధించాలని ప్రధాని శ్రీ శాస్త్రి కోరుతూ ఈపథకాలు విజయవంతం కావిలో తప్పనిసరిగా ప్రభుత్వం అదనపుపన్నులు విధించాల్సిరాగలదని సూచించారు.

హోంమంత్రి శ్రీ నందా సరిహద్దుల్లోని ప్రజల స్థైర్య స్థయిర్యాలను, మతోన్మాదం విచ్చల విడి కాకుండా నిగ్రహంతో వ్యవహరించిన ప్రజలవిజ్ఞతను ప్రశంసించారు. సరిహద్దు రక్షణ వ్యవస్థ పూర్తిగా పునర్వ్యవస్థీకరించబడుతున్నట్లుయన చెప్పారు. హోంగార్డులు, గ్రామవలంటీరు దళాల ప్రాధాన్యాన్ని అభివృద్ధి అవళ్యకతను శ్రీ నందా వివరించారు.

సర్దార్ స్వర్ణసింగు అంతర్జాతీయ పరిస్థితిని గురించి వివరిస్తూ భద్రతా సంఘం తీర్పుసంఘం కాదనీ శాంతి స్థాపనకు కొన్ని నిబంధనల్ని మాత్రమే అది అమలుపరచగలదనీ అన్నారు.

గవర్నర్లు దేశంలో సైనికుల సంఖ్యను 8లక్షల నుండి 10 లక్షలకు పెంచాలని సూచించారు. 15 లక్షల సంఖ్యలోగల ఎన్. సి. సి. దళాలు సరిహద్దుల్లో మంచికృషి చేసినట్లు రక్షణమంత్రి శ్రీ చ్యవన్ పేర్కొని సైనికసంఖ్యను పెంచితే అందుకు తగిన ఆయుధసామగ్రిని సాధించడం ముఖ్యమన్నారు. 15 గురు గవర్నర్లు, ముగ్గురు లెఫ్టినెంట్ గవర్నర్లు మొత్తం అందరూ- ఈ ద్విదిన సమావేశానికి హాజరవుతున్నారు.

....

విమాన ప్రమాదములో 9 మంది టర్కిష్ సైనికాధికారు మృతి

అంకారా, నవం 17

అంకారాకు సమీపంలో గతరాత్రి ఒక సైనికవిమానం కిందికిదిగుతుండగా ప్రమాదానికి లోనయి తొమ్మిదిమంది టర్కిష్ సైనికాధికారులు దుర్మరణం చెందారు. ఈవిమానం తూర్పు టర్కీ నుండి బయలుదేరివచ్చిందని తెలుస్తున్నది.

జాలల దినోత్సవంనాడు నెల్లూరు జిల్లా కావలిలో ఉపరాష్ట్రపతి డా॥ జాకిర్ హుస్సేన్ నెహ్రూచిత్రపటాన్ని ఆవిష్కరించారు.

66_67 వార్షిక ప్రణాళికలో పరిశ్రమలకై రు. 500 కోట్లు

న్యూఢిల్లీ, నవంబరు 17

1966 67 వార్షిక ప్రణాళికలో పరిశ్రమలకై కేంద్ర ప్రభుత్వము రు. 500 కోట్లు కేటాయిస్తుందని ఇందులో రు. 120 నుండి 130కోట్ల వరకు విదేశీ మారక ద్రవ్యం ఉండగలదని తలచబడుతున్నది.

ప్లానింగ్ కమిషన్ పరిశ్రమల విభాగపు సభ్యుడు ఎస్-జి- బార్వే ఈ సమాచారాన్ని తెలిపారు-

ఈ వార్షిక ప్రణాళికలో చేరే స్కీములలో రు-85 కోట్ల విదేశీ మారక ద్రవ్యం సమకూర్చడానికి ఈనరకే ఒప్పందాలు జరిగాయి- ఇక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విభాగాలలో పరిశ్రమల విస్తరణ సాధారణ ప్రాతిపదికపైనే జరుగుతుంది-

పార్లమెంటు యొక్క ప్రణాళికా విభాగ సలహా సంఘ సమావేశములో శ్రీ బార్వే ఈ వివరాల తెలిపారు- దీనికి కమిషన్ ఉపాధ్యక్షులు అశోక్ మెహతా, ప్లానింగ్ శాఖమంత్రి బి.ఆర్. భగత్ హాజరయినారు-

అస్సాంలో మరో నూనెగని లభ్యం

న్యూఢిల్లీ. నవంబర్ 17

అస్సాంలోని దూమ్‌దూమా ప్రాంతములో నూనె నిక్షేపం లభించే మరో ప్రాంతాన్ని ఆయిల్ ఇండియా కంపెనీ కనుగొన్నది. ఈప్రాంతంలో త్రవ్వినవాల్లవబావి ఈ నూనె నిక్షేపం ఉన్నట్టుల స్పష్టంచేసింది. మరికొన్ని బావుల త్రవ్విన తర్వాత ఈ నూనె గని ఎంత మేరకు వ్యాపించి ఉన్నదో స్పష్టము కాగలదు.

గఫర్‌ఖాన్‌కు భారత్ సుస్వాగతం

లోకసభలో శ్రీ స్వర్ణసింగు ప్రకటన

న్యూఢిల్లీ, నవంబరు 17

ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖానుకు భారతదేశం హృదయ పూర్వకమైన స్వాగతమివ్వగలదని, ఫక్తూన్‌ప్రజల సహజ వాంఛ అయిన ఫక్తూనిస్తాన్‌ను సాధించడముకోసం ఆయనఇక్కడ ఎలాంటి కార్యక్రమాన్ని తలపెట్టినా ప్రభుత్వం తోడ్పడగలదని నేడులోకసభలో విదేశవ్యవహారాలమంత్రి శ్రీ స్వర్ణసింగ్ ప్రకటించారు-

విదేశ వ్యవహారాలపై నేడులోకసభలో చర్చలు జరుగుతున్న సందర్భములో శ్రీ స్వర్ణసింగ్ పైవిధంగా అన్నారు- మనకు స్వాతంత్ర్యాన్ని సంపాదించి ఇచ్చిన జాతీయనాయకుల్లో ఒకడయిన ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ పట్ల భారత ప్రభుత్వానికిఉన్నత గౌరవాభిమానాలు వున్నాయని ఆయన ప్రకటించగానే సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

నల్లమలై అడవులలో పశుగ్రాసం నిల్వలు

వెంటనే ప్రారంభిస్తున్నామని శ్రీ చెంచురామానాయుడు వెల్లడి

హైదరాబాదు, నవం 17

కర్నూల్ జిల్లాలోని నల్లమలై అరణ్యప్రాంతములో పశుగ్రాసం నిల్వలను పెట్టడం ప్రారంభించబడుతుందని నేడు ఇక్కడ పత్రికా విలేఖరులతో ముచ్చటిస్తూ అటవీశాఖామంత్రి శ్రీ యన్. చెంచురామానాయుడు వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్‌తోపాటు దేశము మొత్తంలో ఆరురాష్ట్రాలలో పశుగ్రాసం నిల్వలను పెట్టాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఆ ప్రతిపాదనను అనుసరించి ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధప్రాంతాలలో కాటక పరిస్థితి విస్తరిస్తున్నందువల్ల వెంటనే ఈ పశుగ్రాసం నిల్వలను ప్రారంభించడానికి రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

ప్రథమంగా నల్లమలై అడవుల నుండి సేకరించిన గడ్డితో 500టన్నుల గడ్డిని నిల్వగా వేస్తారు. అవసరమున్న ప్రాంతాలకు ఈగడ్డిని ఉచితంగా సరఫరాచేసి పంపిణీ చేయడమని మంత్రి నివరించారు.

చక్కెర ఎగుమతి హెచ్చింపుసకు తలంపు

న్యూఢిల్లీ, నవం 17

విదేశములకు చక్కెర యెగుమతి 1965-66 సంవత్సరమునకు 2.15 కోట్ల టన్నులనుండి 8 కోట్ల టన్నుల వరకు పెంచుటకు భారత ప్రభుత్వము తలపెడుతున్నది.

చిన్న లోకసభలో ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం లిఖిత రూపముగా సమాధానమిస్తూ ఈ విషయం తెలియజేశారు.

కనిగిరి రిజర్వాయర్‌లో నీరు తగ్గిన పరిస్థితి

నెల్లూరు, నవం 17

నెల్లూరు జిల్లాలో వంటలు తీవ్రంగా దెబ్బతినడంవల్ల పరిస్థితి విషమించిందని, ఈ తీవ్రపరిస్థితిని ఎదుర్కొడానికి వెంటనే కె. సి. కాలువనుండి కనిగిరి రిజర్వాయర్‌కు నీటిని సరఫరాచేయడం అవసరమని నేడు కోవూరు పంచాయత్ సమితి అధ్యక్షులు ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డికి తంతి ద్వారా తెలియజేశారు.

కనిగిరి రిజర్వాయర్‌లో కొన్ని రోజులకు మాత్రమే సరిపోయే నీరు వుందని, వంటలు మరీ దెబ్బతినకుండా వుండాలంటే నీటిసరఫరా జరగాలని ఈ తంతి వివరిస్తున్నది.

అదనంగా లక్ష ఎకరాల సాగుకు ఏర్పాట్లు

శ్రీశైలం ప్రాజెక్టుకు4,5 కోట్లు, దిగువసీలేరుకు 3 కోట్లు ప్లానింగ్ కమిషన్ కేటాయింపు

న్యూఢిల్లీ, నవంబరు 17

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 1966–67 సంవత్సర ప్రణాళికకై ప్లానింగ్‌కమిషన్ 79.25 కోట్ల వ్యయాన్ని నేడు నిర్ధారించింది. ఇందులో 5 కోట్లు దాదాపు కేంద్రసహాయంగా లభించగలదని తెలుస్తున్నది, ఈయేడాది విధించిన కోట్ల రూపాయల అదనపు పన్నులు, వచ్చేయేడు విధించదలిచే కోట్ల రూపాయల అదనపు పన్నుల ఆదాయముతోసహా 66-67 లో ఆంధ్రప్రదేశ్ ఆదాయం 29. 5 కోట్లు ఉండగలదని అంచనా. నాగార్జున సాగర్ ప్రాజెక్టును రాష్ట్రమే నిర్వహించునట్లు ఈవేళ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, ప్లానింగుకమిషన్ ధర్మాధ్యక్షుడు శ్రీ అశోకమెహతాల రెండు గంటల చర్చల అనంతరం నిర్ణయింపబడింది.

శ్రీశైలం, దిగువసీలేరు ప్రాజెక్టులకు మాత్రం 66-67 ప్రణాళికలో ప్లానింగ్ కమిషన్ అవకాశాలు కల్పించింది.

ఆంధ్రప్రదేశ్ తొలి రాష్ట్రముగా 66-67 ప్రణాళికను గురించిన చర్చలు నేటినుండి ప్లానింగు కమిషన్ ప్రారంభించింది. నేటి చర్చలకు రాష్ట్రార్థికమంత్రి డా॥ దేవ్నారెడ్డి, ఇతర ఉన్నతాధికారులుకూడా హాజరయ్యారు. 66-67 ప్రణాళికలో ఆయా రంగాలకు కేటాయింపులు ఇలా ఉన్నాయి:

వ్యవసాయం 15 కోట్లు, విద్యుచ్ఛక్తిరంగం 82 కోట్లు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు 8.5 కోట్లు, మేజర్ మీడియం ఇరిగేషన్ పథకాలు రు 4 9 కోట్లు, సాంఘిక సేవాపథకాలు 9 కోట్లు, సహకార సమాజాభివృద్ధి కార్యక్రమాలు 2 81 కోట్లు, రవాణా 4 కోట్లు, ధరిశకలు 2.90 కోట్లు.

ప్రస్తుత సూచనల ప్రకారం నాగార్జునసాగర్ డాం నిర్మాణం 66-67లో పూర్తి కాగలదని భావించబడుతున్నది.

ఈ ప్రాజెక్టువల్లకాక తుంగభద్ర ఎగువకాలువ, దిగువ కాలువలు, రెండు ప్రాజెక్టు, కె. సి. కాలువ, మరో 25 మీడియం ప్రాజెక్టులద్వారా అదనముగా లక్షఎకరాలు సాగుకు తేవడానికి శక్తియుక్తులు సమకూర్చబడ్డాయి. [illegible] 800 మెగావాట్ల విద్యుదుత్పత్తి అధికమయ్యేట్లు 1967 జూన్‌లో కొత్త గూడెం ధర్మల్ ప్రాజెక్టు 3యూనిట్లు ఎగువసీలేరు ప్రాజెక్టు 3 యూనిట్లు ప్రారంభించబడుతాయి.

ఈ ప్రణాళికలో శ్రీశైలము ప్రాజెక్టుకు 45 కోట్లు, దిగువ సీలేరు ప్రాజెక్టుకు 8 కోట్లు (రెండూ కొత్తవే, కేటాయించబడ్డాయి.

3 వేల వడ్ల దంపుడుమరల నిషేధం

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ చర్య

కలకత్తా, నవం 17

భారత రక్షణ నిబంధనల క్రింద పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం దాదాపు 3వేల వడ్ల దంపుడు మిషన్‌లను ఆడించడాన్ని నిషేధించింది.

వడ్లను మరపట్టే 3వేల లైసెన్సులు గల మిషన్‌లు లైసెన్సులేని పెక్కు మిషన్‌లు పశ్చిమ బెంగాల్ లో ఉండటంవల్ల బియ్యం దాపరికం దొంగవ్యాపారము అధికముగా జరుగుతున్నందున పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఈచర్యను తీసుకున్నది. ఈ వడ్ల దంపుడు యంత్రములు పశ్చిమ బెంగాల్, బీహార్ సరిహద్దులో ఉన్నాయి.

గృహనిర్మాణ పథకాలకు భీమా కార్పొరేషన్‌చే రూ॥ 45 కోట్ల పంపిణీ

న్యూఢిల్లీ, నవం 17

రాష్ట్ర ప్రభుత్వాలకు గృహనిర్మాణ పథకాలకోసం తృతీయ ప్రణాళికాలములోని మొదటినాలుగుసంవత్సరాలలో జీవిత భీమా కార్పొరేషన్ ఇప్పటివరకు రూ॥ 45 కోట్లను వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేసిందని నేడు రాజ్యసభలో గృహనిర్మాణ మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా వెల్లడించారు.

జీవిత భీమా కార్పొరేషన్ ఈగృహనిర్మాణ పథకాలకోసం మొత్తము రూ॥ 60 కోట్లను కేటాయించింది. వీటిలో ప్రస్తుతం మిగిలిన రూ॥ 15 కోట్లలో నవంబర్ నెలనుండి ప్రతినెలా రూ॥ 8 కోట్ల చొప్పున రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేయడానికి కార్పొరేషన్ నిర్ణయించింది.

అయితే ప్రస్తుత ఆర్థిక సూచ్యమము దృష్ట్యా ఈ పెట్టుబడుల మంజూరుకోసం ప్రణాళికాసంఘం, ఆర్థిక మంత్రిత్వశాఖ ఆమోదాన్ని పొందవలసి వుంటుందని మంత్రి వివరించారు.

బంగారుబాండ్ల పథకం

దొంగబంగారాన్ని ఆశించి నంతగా బయటికి లాగగలుగ లేదని మంత్రి ఒప్పుకోలు

న్యూఢిల్లీ, నవం 17

దొంగబాటుగా ఉంచుకొన్న బంగారాన్ని బంగారుబాండ్లలో పెట్టవత్సని ప్రభుత్వం కల్పించిన వివిధ సౌకర్యాల వల్ల తగినంత ఫలితం కన్పించ లేదని ఆర్థికశాఖ స్టేట్ మంత్రి బి.ఆర్. భగత్ నేడు రాజ్యసభలో అంగీకరించారు.

శ్రీ భగత్ ప్రభుత్వపు బంగారు కంట్రోలు విధానంలో ఎట్టి మార్పు ఉండబోదని గూడా వివరించారు.

ఎం.ఎం.జారియా వేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ బంగారు బాండ్ల స్కీములో ఏమైన లోపాలుంటే సవరించబడగలవన్నారు. ప్రభుత్వంకొన్ని స్కీముల క్రింద ఇచ్చిన సౌకర్యాలు వచ్చే మార్చి నెలవరకు కొనసాగగలవన్నారు.

"చిల్లికాదుతూటు" అన్నట్లు రాయబారిబౌల్స్ ప్రసంగం

ఇండో-పాక్ యుద్ధం అనంతరం అమెరికా విధానాలపై నిర్మొహమాటంగా వివరణ

అహ్మదాబాద్, నవం 17

భారత ప్రభుత్వ రాజకీయ విధానాల్ని మార్పించేందుకు అమెరికా పి. ఎల్. 480 ఆహార సహాయాన్ని వినియోగించ దలుస్తున్నట్లు కొన్ని భారతీయ పత్రికలలో ప్రచురితమైన వార్తలు నూటికి నూరుపాళ్లు అర్థంలేని వాతలని అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ నేడు పేర్కొంటూ గత 14 సంవత్సరాలుగా అమెరికా ప్రభుత్వం 86 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు, పాలు సరఫరా చేయగా 10 మిలియన్ల భారతీయ బాల బాలికలు ప్రతిరోజూ అరగిస్తున్నారని సగర్వంగా ప్రకటించాడు.

సహాయంద్వారా భారత ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడం అమెరికా పద్ధతి కాదనీ పైగా కీలకసమస్యలలో భారత ప్రభుత్వం అమెరికాకు భిన్నమైన విధానాల్ని అనుసరించి ఉన్నదనీ చెస్టర్ బౌల్స్ పేర్కొన్నాడు. వీట్నాం విషయంలో భారత ప్రభుత్వం అమెరికా విధానాన్ని పూర్తిగా వ్యతిరేకించి ఉత్తర వీట్నాంను బలపరిచినప్పటికీ చైనా అల్టిమేటం ఇచ్చినప్పుడుమొట్టమొదటగా ఆ అల్టిమేటంకు హర్షము తెలిపినది ఉత్తర వీట్నామేనని చెస్టర్ బౌల్స్ ఇదివిచిత్ర వైపరీత్యమనీ అన్నాడు.

ఇక్కడి లాస్కీ ఇన్‌స్టిట్యూట్‌లో నేడు చెస్టర్ బౌల్స్ ప్రసంగించాడు. అధికంగా ఆయన ఇండో-పాక్ విభేదంపట్ల అమెరికా వైఖరిని గురించే మాట్లాడాడు. పాకిస్తాన్‌తో యుద్ధము జరగస్థాయి ఉన్న సెప్టెంబరులో 587820 టన్నుల గోధుమతో 34 నౌకలు, అక్టోబరులో 586వేలటన్నుల ధాన్యంతో 35 నౌకలు భారత దేశానికి వచ్చాయనీ ఈ నెలలోనూ సప్లయి అలాగే సాగుతున్నదనీ బౌల్స్ అన్నాడు. అభివృద్ధి ఋణాల విషయములోకూడా మునుపటి ఒప్పందాల్ని కాదంటున్నదేమీ లేదనీ వాటి ప్రకారం రు. 256.2 కోట్లు భారత దేశానికి లభిస్తాయనీ చెస్టర్ బౌల్స్ అన్నాడు.

కాకపోతేఇండియా-పాకిస్తాన్‌ల మధ్య సంఘర్షణకొనసాగడానికి తోడ్పడడం అమెరికాకు యిష్టం లేదు. కాబట్టి ముస్తుందు ఇచ్చే ఋణాల్ని మాత్రం ఇండియా-పాకిస్తాన్‌లు రెంటికీ అమెరికా అందజేయలేదని చెస్టర్ బౌల్స్ తన ప్రసంగములో తెలిపాడు.

గత పదేళ్ళుగా భారతీయార్థిక వ్యవహారాలు పలువిధాల అభివృద్ధికరముగా ఉన్నప్పటికీ కొందరు భారతీయ నిపుణులు రాజకీయ వేత్తలు భావిస్తున్నట్లు ఇప్పటికన్న యింకా అభివృద్ధి సాధించి ఉండవచ్చునని అమెరికా కూడా అనుకుంటున్నట్లు చెస్టర్ బౌల్స్ తాను నిర్మొహమాటంగా చెబుతున్నానన్నాడు ఉదాహరణకు జనాభాను నిరోధించి అధికోత్పత్తిని ఇండియా ఇన్నాళ్ళలో సాధించాల్సిందన్నాడు. భారత పరిశ్రమలనేకము ముడిపదార్థాలు, విడిభాగాలు దిగుమతి చేసుకొనే సౌకర్యాలు లేక వెనుకబడుతున్న మాట నిజమేనంటూ బౌల్స్ జపాన్, ఇటలీ తదితర అభివృద్ధిసాధక ప్రజాస్వామ్య దేశాల నుండి అనుభవాన్ని భారతదేశం వినియోగించుకొని ప్రైవేటు పరిశ్రమలకు ఆవిష్కరణ ప్రోత్సాహాన్ని పొందితే భారతార్థిక స్థితి మెరుగౌతుందని విశ్వసిస్తున్నానన్నాడు.

రష్యా - అమెరికాల మధ్య విభేదాలను తొలగించడానికి ఇన్నాళ్ళు భారత దేశం కృషి చేసినట్లే ఇండియా- పాకిస్తాన్‌ల మధ్య విభేదాల తొలగింపునకు అమెరికా ఉద్దేశిస్తూనే యేచర్యనయినా గయికొంటున్నట్లు చెస్టర్ బౌల్స్ అన్నాడు.

పాకిస్తాన్‌కు ఇచ్చిన అమెరికా ఆయుధాలు భారత దేశముపై యుద్ధములో వాడుకఅయినప్పుడుపరిష్కారమేమిటా అని ఆలోచించి ఉభయదేశాలకూ ఆయుధ సహాయం నిలుపడమే మంచిదని అమెరికా అనుకున్నట్లు బౌల్స్ ప్రస్తావించాడు.

అనేక విషయాలలో ఇండియాఅమెరికాలు ఏకీభవించకపోవడం సహజమే అయినా సుస్థిర స్వచ్ఛంద ఆర్థికాభివృద్ధికి స్వచ్ఛంధ వైభవోపేత శాంతిమయ భారతదేశం ముఖ్యావసరమని బౌల్స్ పేర్కొన్నాడు. భారత దేశం స్వాతంత్ర్యం పొందిన గత 18 సంవత్సరాలనుంచి ఒడుదుడుకులు లేని స్నేహరాజ్యంగాఉన్నది ఒక్క అమెరికాయే అని చెస్టర్ బౌల్స్ పేర్కొన్నాడు కూడా, 1952 నుండి 1200 కోట్ల రూపాయల విలువగలసహాయం భారత దేశానికి అమెరికా అందజేసినట్లాయన తెలిపాడు.

భారత దేశం చేయ గలదు...

ఇదే భావం భారతీయ పరిశ్రమలకు ప్రోత్సాహం ఇస్తోంది. ప్రతి ఏడాది జనవరి 1 నుంచి ఫిబ్రవరి 10 వరకు హైదరాబాదులో జరిగే అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన లిఖించేది కూడాయిదే. ఈ నలభై రోజులలో జరగై లక్షం మంది వరకు ఈ ప్రదర్శనను సందర్శించి పారిశ్రామిక రంగంలో సాధించిన ప్రగతిని పరిశీలిస్తారు-పబ్లిక్ రంగాలలోను, సహకార రంగాలలోను, ప్రయివేటు రంగాలలోను.

AIIE

26 వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము హైదరాబాద్

విపరంగైన ప్రాయింటి కొ కార్యదర్శి, ఎగ్జిబిషన్ సొసైటి మర్రిగూడా హౌస్ హైదరాబాద్ అంధ్ర ప్రదేశ్



దేశరక్షణకు ఆదాయం పెంచు

స్టాల్స్ నిమిత్తం దరఖాస్తులకు చివరి తేది 30-11-65

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

మీ డబ్బుకు ప్రశాంతమైన భద్రత

నైట్ సేఫ్ డిపాజిట్ సౌకర్యములు:

ఎక్కువ డబ్బుతో రాత్రిళ్ళు నిర్జనమైన వీధులలో సంచరించుట ప్రమాదకరము. సాహసించవద్దు! స్టేట్ బ్యాంక్, గన్ ఫౌండ్రి కార్యాలయంచే ఏర్పాటు చేయబడిన ప్రత్యేకమైన రాత్రి రక్షణా సౌకర్యములను వినియోగించుకోండి. బ్యాంక్ వేళల తర్వాత డబ్బు వసూలు చేసుకొనే కాంట్రాక్టర్లకు యీ సౌకర్యం విస్తరించబడింది. కిరాయి సంచులకు నెలకు రు. 5/- మాత్రమే.

బ్లాక్ బోర్డుల కొరకు
ప్రభాత్ ఇంక్
ప్రభాత్ ఇండస్ట్రియల్ వర్క్స్, బల్గావ్. (మహారాష్ట్ర)

ప్రకటన

ఎక్స్ బలాబ్‌గర్ నుండి హైదరాబాద్‌కు వాగన్‌లోడ్స్‌కు మాత్రమే 1-11-65 నుండి ప్రవేశపెట్టబడిన పిక్లిక్విక్ ట్రాన్సిట్ సర్వీసు సౌకర్యమును 20-11-65 నుండి బలాబ్‌గర్ గుడ్ ఇయర్ సైడింగ్‌కు విస్తరించబడి, బలాబ్‌గర్ హైదరాబాద్ సర్వీసుకు వర్తించే నిబంధనలే వర్తించును.

మన దేశంలో టెలివిజన్ సెట్లు తయారీ

ప్రభుత్వ విధానం విశదీకరణ

న్యూఢిల్లీ, నవంబరు 17

దేశంలో టెలివిజన్ సెట్లను తయారుచేసే విషయములో ప్రభుత్వ విధానాన్ని రేడియో, సమాచార మంత్రిత్వశాఖ విశదీకరించింది.

టెలివిజన్ సెట్లను తయారుచేయటములో మనకున్న విజ్ఞానాన్నీ, శక్తి సామర్థ్యాలనూ, వీటి ఉత్పత్తికిగాను కావలసిన ముఖ్యవస్తువులు, ముడి పదార్థాలనూ, ఈ విషయాలన్నిటిని దృష్టియందుంచుకొని టెలివిజన్ సెట్లను తయారుచేసే విషయాన్ని పరిశీలించటం జరుగుతుందని అధికార రీత్యా తెలియచేయబడింది.

విదేశీసహకారం పొందటం అవసరమైతే దీన్నికూడా ఈ విషయాలను దృష్టియందుంచుకొనే పరిశీలించడము జరుగుతుంది.

పని వారలకు అధిక సౌకర్యాల కల్పించాలి

కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య సూచన

న్యూఢిల్లీ, నవం 17

ప్రయివేట్ మరియు ప్రభుత్వ రంగంలోని కార్మికులకు తగు సౌకర్యాల కల్పించాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య కోరారు.

పరపడిన విపత్తత అనే రెండు అనర్థాలను మన సమాజం [illegible] నిరంతరంగా ఎదుర్కొంటున్నదని ఈ రెంటినీ రూపుమాపుటకు కృషి జరుగాలని శ్రీ సంజీవయ్య కోరారు. ఇక్కడ వీరు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఉద్యోగుల సంఘ మహాసభకు ప్రారంభోత్సవం చేశారు. ఇట్టి సంఘాలు కార్మికుల ప్రయోజనాల సాధనకే కాక పరిశ్రమలలో ఉత్పన్నమయ్యే సమస్యల పరిష్కారానికి ఇవి ప్రభుత్వానికి మేనేజ్‌మెంటుకు సహాయకారిగా ఉండగలవన్నారు.

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలు గూడ బోనస్ అర్డినెన్స్ ప్రకారం లాభాలు వచ్చినా రాకున్నా పని వారలకు వేతనంలో నల్లు శాతం బోనసు ఇస్తున్నాయని బోనసు యొక్కగరిష్ఠ శాతాన్ని వేతనంలో ఇరువదిశాతానికి మించి పెంచాలాలేదా అనే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని శ్రీ సంజీవయ్య ఈ సమావేశంలో తెలిపారు.

.... ×

ఇసామియా బజారు హైస్కూలు విద్యార్థి హానియన్

డా॥ దివాకర్ల వేంకటావధాని గారిచే ప్రారంభోత్సవం

హైదరాబాదు, నవంబర్ 17

ప్రభుత్వోన్నత పాఠశాల ఇసామియా బజారులో నిన్న శ్రీ ఎర్రంరంగనాయకులు (పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు) అధ్యక్షతన శ్రీయుతులు డాక్టరు దివాకర్ల వేంటావధానిగారు విద్యార్థిసంఘమునకు ప్రారంభోత్సవం జరిపిరి. శ్రీ అవధానిగారు దేశభాషలలో తెలుగులెస్సయను నానుడి ఎట్లు వచ్చినదో విపులముగా విశదీకరించిరి. తెలుగుభాష అచ్చతెనుగు మధురమైనదనియు, కోమలము, మృదుమధురమైనదనియు వక్కాణించిరి. ఇట్టి అమృతమయమగు తెలుగు భాషలో భక్తి, జ్ఞాన వైరాగ్య, శృంగార, నీతి పారమార్థ విషయములు విరివిగా గలవనియు ఇట్టి భాషను విద్యార్థులు అధ్యయనమొనర్చుటశ్రేయస్కరమైనదనియు ఉద్ఘాటించిరి. శ్రీ ఎర్రంరంగనాయకులుగారు క్రమశిక్షణను గురించి విద్యార్థులకు హితోపదేశము గావించిరి. విద్యార్థి సంఘము ఉపాధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ శ్రీ అవధానిగారికి స్వాగతవచనములు పలికిరి. కార్యదర్శి రహిముద్దీన్ కృతజ్ఞతాభివందనములతో సభముగింపబడెను.

చాంద్ర విశ్వావసు సం॥
కార్తిక కృష్ణ దశమి
ప 2-27 ఉత్తర ఫల్గుని రా 3-30
పవ 11-26 మొ: 12-58 వరకు
తిథి 10+11 ద్వయం
(శాలివాహనశకము: 27-8-1887)
18-11-1965 గురువారము

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 35280
18 నవంబరు 1965 గురువారం

కాశ్మీరు మూల్యంగా శాంతి సాధ్యం కాదు

—o—

లోకసభలో విదేశాంగ వ్యవహారాల మీద చర్చ జరుగుచున్న సందర్భములో మాట్లాడుచు ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి మరొక పర్యాయము కాశ్మీరు విషయములో భారతదేశము అనుసరించుచున్న వైఖరిని ప్రపంచానికి స్పష్టం చేసినారు. కాశ్మీరును కబళించడానికి పాకిస్తాన్ పన్నుచున్న కుట్రలను, అది జరుపుచున్న దురాక్రమణలను, కాశ్మీరులో గందరగోళము వ్యాపించి యున్నదని ప్రపంచాన్ని నమ్మించడానికి పాకిస్తాన్ జరుపుచున్న ప్రచారాన్ని, ఐక్యరాజ్య సమితి మరికొన్ని దేశాలు అనుసరించుచున్న విచిత్రమైన ధోరణిని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి లోకసభలో వివరంగా వెల్లడి చేసినారు. ఏది యేమయినప్పటికిని, కాశ్మీరు రాష్ట్రము భారత దేశములో ఒక అంతర్భాగమన్న విధానము నుండి భారతదేశము యెంతమాత్రము ప్రక్కకు తొలగదని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి లోకసభలో పునరుద్ఘాటించినారు.

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు తమకు మధ్య సమావేశము యేర్పాటు చేయడములో సోవియట్ ప్రధాన మంత్రి మిస్టర్ కోసిగిన్ ప్రయత్నాలను తాము అంగీకరించగలమని, అయితే యీ సమావేశములో కాశ్మీరును గురించి చర్చలు జరుగడానికి వీలులేదని ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి ప్రకటించినారు. భారత-పాకిస్తాన్ దేశాల మొత్తము సంబంధాలను గురించి అధ్యక్షుడు అయూబ్ ఖాన్ తో సంభాషణలు జరుపడానికి తాము సిద్ధముగా ఉన్నామని గూడా శ్రీ శాస్త్రి వెల్లడించినారు. మన ప్రధాన మంత్రి అభిప్రాయపడినట్లు అయూబ్ ఖాన్‌తో సమావేశము యేర్పాటు చేయడానికి సోవియట్ ప్రధాన మంత్రి చేసెడి ప్రయత్నాలను అంగీకరించవలసినదే; ఆ ప్రయత్నాలను హర్షించవలసినదే. అయితే ప్రత్యేకించి కాశ్మీరును గురించి చర్చలు జరుపడానికి, సంప్రదింపులు చేయడానికి భారతదేశము యెంతమాత్రము అంగీకరించరాదు; కాశ్మీరు మన అంతర్భాగమన్నది తుది నిర్ణయము; దీని మీద చర్చలు మనకు సమ్మతము కావు.

సఖ్యతను, స్నేహాన్ని పెంపొందింప చేయడానికి కాశ్మీరును వదిలి పెట్టుకొనవలెనని సూచించినచో ఆ సూచనను మనము అంగీకరించలేమని గూడా ప్రధాన మంత్రి శ్రీ శాస్త్రి స్పష్టీకరించినారు.

లోకసభలో విదేశాంగ వ్యవహారాల మీద చర్చ సందర్భముగా శ్రీ శాస్త్రి భద్రతా మండలిని గురించి చేసిన విమర్శ గమనించదగినది; భద్రతా మండలి పాకిస్తాన్‌ను దురాక్రమణ దారుగా ప్రకటించనందున పాకిస్తాన్ దురాక్రమణ తత్వానికి ప్రోత్సాహము దొరుకుచున్నదని శ్రీ శాస్త్రి విమర్శించినారు. పాకిస్తాన్ చాంబ్ సెక్టరులో అంతర్జాతీయ సరిహద్దును అతిక్రమించిన తరువాత స్వయం రక్షణకొరకు భారత దేశము లాహోరు సెక్టరులో ప్రవేశించినప్పుడు కొన్ని స్నేహదేశాలు అనుసరించిన దురదృష్టకర. అన్యాయ వైఖరిని గూడా ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి నిరసించినారు. ఏ దేశము యే క్షణమున యెటువంటి రంగును మార్చుకున్నప్పటికిని భారత ప్రజలు యెటువంటి త్యాగానికైనను సిద్ధమయి దేశ స్వాతంత్ర్య, సార్వభౌమాధికారాలను సంరక్షించుకొనక తప్పదు.

హైద్రాబాద్-బెంగుళూర్ల మధ్య ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు

మైసూరు ప్రభుత్వంతో సంప్రదింపులు

హైదరాబాదు, నవం 17

రాష్ట్ర రోడ్ రవాణా సంస్థవారి అభివృద్ధి పథకాలకు అగు ఖర్చులో ప్రస్తుతమిస్తున్న మూడవ వంతుకంటే ఎక్కువ ఇవ్వమని రైల్వే సంస్థవారిని అభ్యర్థించగా వారు దీనిని ఆమోదించలేదు

హైదరాబాద్- బెంగుళూర్ల మధ్య రోడ్ రవాణా సంస్థవారు ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసును ఏర్పాటు చేయుటకు మైసూరు ప్రభుత్వమువారితో సంప్రదింపులు జరుపుకున్నట్లు ఈ సంస్థ అధికారి ఒకరు చెప్పారు.

ఇదేవిధంగా అంతర్‌రాష్ట్ర బస్సు సర్వీసు నిమిత్తం మహారాష్ట్ర ప్రభుత్వంతోకూడా సంప్రదింపులు జరుగుతున్నాయని తెలియవచ్చింది.

తన రెండు నేత్రాలను మరణానంతరము దానముచేసి ఇద్దరికి దృష్టి ప్రదానం చేసిన ధన్యజీవి శ్రీమతి సుందర్ బహన్ వయస్సు 70 సంవత్సరాలు

ఆహారరక్షణరంగాలలో ఇతోధిక కృషి

పాకిస్తాన్-చైనాల ఉపద్రవం ఇంకా కలదని గవర్నర్ల సమావేశంలో రాష్ట్రపతి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, నవంబరు 17

"మన ప్రజలు మన భూభాగం"పై పాకిస్తాన్ సమీప భవిష్యత్తులో తిరిగి దాడికిదిగే ప్రమాదమున్నదని రాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ నేడు హెచ్చరించారు.

రాష్ట్ర గవర్నరుల వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ పాకిస్తాన్‌కు తోడుగా చైనా గూడా సైనిక చర్యలకు దిగే ప్రమాదం లేకపోలేదని మన భౌగోళిక సంఘటితత్వానికి ప్రజాస్వామిక జీవన విధానానికిగల ఈ ద్వివిధ ప్రమాదాన్ని ఎదుర్కొనుటకై సన్నద్ధమవడం తప్ప గత్యంతరం లేదని రాష్ట్రపతి వివరించారు.

పాకిస్తాన్‌తో ఇప్పుడు అమలులో ఉన్న యుద్ధవిరమణ చాలా అస్థిమితముగా ఉన్నదని, పరిస్థితి పెక్కుఉల్లంఘనలు జరుగుతున్నాయని ఈ స్థితిలో తిరిగి పోరాటం ప్రారంభమైనా ఆశ్చర్యపడాల్సిన పనిలేదన్నారు రాష్ట్రపతి. పాకిస్తాన్ వైఖరిలో ఎట్టిమార్పు కానరావడంలేదని చెప్పారు శాంతికై కృషి చేయటానికి పాకిస్తాన్‌తో గౌరవప్రదమైన ఒప్పందానికి రావడానికి మనం సిద్ధమేకాని మన అంతరంగిక వ్యవహారాలలో ఇతరుల జోక్యాన్ని సహించము. మన దేశంలోని ఇతర రాష్ట్రాలకువలెనే కాశ్మీర్‌లో అంతరంగిక సమస్యలు ఏమైనాఉంటే వానిని పరిష్కరించుకొనగలం.

దేశీయులు వర్తమానములో గాని, భవిష్యత్తులోగాని ఎట్టి పరిస్థితులనైనా ఎదుర్కొనడానికి సమర్థులే. ని ఐక్యంగా పురోగమించగలరని అభిప్రాయ పడినారు నేటి ఆత్యయిక స్థితి దృష్ట్యా దేశస్థితిగతుల సమీక్షించారు. ఆహారోత్పత్తిని హెచ్చించడానికి పారిశ్రామిక అభివృద్ధి సాధనకు ఎక్కువ కృషి జరుగాలన్నారు. ఆర్థిక పరిస్థితిని గూర్చి ధరల పెరుగుగల పరిస్థితి క్లిష్టముగా తయారవుతున్నదని ఇతర దేశాలకు చెల్లించుటకై విదేశీమారక ద్రవ్య పరిస్థితిగూడా ప్రోత్సాహకరముగా లేవన్నారు రాష్ట్రపతి ప్రభుత్వం ప్రారంభించిన రక్షణ నిధి మరియు బంగారు బాండ్ల ఉద్యమానికి తగు ప్రోత్సాహం లభించగలదనే తాము విశ్వసిస్తున్నామన్నారు. దేశజనాభా తీవ్రగతిన పెరుగుతున్నదని మూడవ ప్రణాళికాంతం వరకు దాదాపు 500 మిలియన్‌లకు దేశ జనాభా పెరుగగలదన్నారు. మన వ్యవసాయ పారిశ్రామిక ఉత్పత్తులు సాముదాయక అభివృద్ధికన్నా ఒకయేటి కొకయేటికి దేశజనాభా పెరుగుతుండటంవల్ల ఆర్థికస్థితిగతులు ప్రమాదకరముగా మారుతున్నాయన్నారు. కుటుంబనియంత్రణ ఉద్యమం గ్రామీణ ప్రాంతాలకు కూడా బాగా వ్యాపించాలని, అప్పుడే ఈ సమస్య పరిష్కృతము కాగలదన్నారు.

... .

ఢిల్లీలోని బ్రిటిష్ హైకమిషన్ ఆఫీసు ముందు ప్రదర్శనలు

న్యూఢిల్లీ, నవం 17

బ్రిటిష్ రొడీషియా విధానానికి ఆక్షేపణను తెలుపుతూ ఇక్కడి బ్రిటిష్ హైకమిషన్ కార్యాలయం ముందు ఆఫ్రికన్ మరియు అరబ్ విద్యార్థులు 88 మంది ప్రదర్శన జరిపారు. ఈ విద్యార్థులు బ్రిటిష్ హైకమీషన్ ఆవరణలో బొరబడి కిటికీల అద్దాలను పగుగొట్టారు. యూనియన్ జాక్ పతాకాన్ని దిగివేసి తగులబెట్టారు ప్రధాన భవనముపై రాళ్లు రువ్వారు. ఈ విద్యార్థులు బ్రిటిష్ హైకమీషన్‌లోని ఒక అధికారికి మెమొరాండము సమర్పించారు.

దేశరక్షణకు పటిష్ఠమైన పునాదులు నెహ్రూకృషి

(గత సంచిక తరువాయి)

రవాణా విదూనాల తయారీ కూడా సాగుతోంది. విమానాల తయారీ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తూ సమర్థంగా నిర్వహించేందుకు హిందూస్తాన్ ఎయిరో నాటిక్సు లిమిటెడు అనే సంస్థను నెలకొల్పారు.

బొంబాయిలోని మజగాన్ డాక్సు లిమిటెడు, కలకత్తాలోని గార్డెన్‌రీచ్ వర్కుషాపు లిమిటెడుఅనే సంస్థలూ, 1960లో జాతిపరం చేయడంతో రక్షణ నౌకల నిర్మాణానికికూడా పునాదివేయడం జరిగింది.

రక్షణ వైజ్ఞానిక పరిశోధనలు

సాయుధదళాల ప్రత్యేక అవసరాలుతీర్చేనిమిత్తం 1949లో రక్షణ మంత్రిత్వశాఖ ఆధ్వర్యంక్రింద నెలకొల్పబడిన రక్షణ వైజ్ఞానిక వ్యవస్థను 958 లో పునర్వ్యవస్థీకరించారు. రక్షణ వైజ్ఞానిక రంగంలో జరుగవలసిన కృషికి తగు ప్రోత్సాహమునిచ్చి గణనీయమైన ప్రగతిని సాధించేనిమిత్తం ఉన్నతాధికారాలుగల రక్షణ వైజ్ఞానిక, అభివృద్ధి సమితిని 1962 లో నెలకొల్పారు. ఈనాడు దేశవ్యాప్తంగా 30రక్షణ వైజ్ఞానిక పరిశోధనాలయాలు నెలకొల్పబడ్డాయి.

1962లో చైనా మన దేశంపై దాడిచేయడంతో రక్షణ రంగంలో క్రొత్త సమస్యలు ఉద్భవించాయి. ఉన్నత పర్వతప్రాంతాలలో ఎముకలుకొరికే చిలిలో యుద్ధం సాగించేందుకు తగు సాధన సామగ్రులను రూపొందించి ఉత్పత్తి చెయ్యవలసిన అవసరం ఏర్పడింది. రక్షణ విజ్ఞానులు ఈ అవసరాలను అతి స్వల్పకాలంలో తీర్చగలిగారు-

ప్రణాళికాబద్ధంగా సాగుతున్న అభివృద్ధికృషిని విచ్ఛిన్నం చెయ్యడమే చైనా మనదేశంపై దాడి జరపడంలో ఒక ఉద్దేశం. మనఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చెయ్యాలని వారి సంకల్పం. కాని ఆర్థిక వ్యవస్థకు దెబ్బతగులరాదని నెహ్రూఅభిప్రాయము. అందుకే ప్రణాళికా కార్యక్రమాలు వేటినీ వారు నిలుపుచేయలేదు ప్రాధాన్యాలతీరును మాత్రం మార్చేందుకు అంగీకరించారు. నిజానికి చైనా దాడి అనంతరం అభివృద్ధి, రక్షణ రంగాలలో సమన్వయ సాధనకు ప్రాముఖ్యము వచ్చింది. అందుకే అభివృద్ధి కృషి కుంటుపడకుండా రక్షణ కృషి సాగేందుకుగాను 1963-64 లో హెచ్చువ్యయంతో రక్షణ బడ్జెటు రూపొందించబడింది.

నెహ్రూ ఇక మరికులేరు. దేశం మళ్ళీ మరోయుద్ధాన్ని చవిచూడవలసివచ్చింది అయితే యుద్ధానంతరం దేశం మరింత పటిష్ఠమైనది. దేశానికింకా విదేశ దాడుల ప్రమాదము తొలగిపోలేదు. అనేక మిత్రదేశాలు భారతదేశానికి సహాయానందించాయి. అందుకుమనం కృతజ్ఞులం. కాని నెహ్రూ చూపిన మార్గంలో ఆయన విధానాలను అనుసరిస్తూ ఆయుధ సామగ్రులూ, తదితర రక్షణ సాధనాల ఉత్పత్తి రంగంలో విశేషంగా త్వరితంగా స్వయం సమృద్ధిని సాధించేందుకు మనం కృషి చేస్తున్నాం. ఈనాడు రక్షణ సామగ్రుల ఉత్పత్తి విషయములో స్వయం సమృద్ధిని సాధించగలమన్న నమ్మకం మనకు కలుగుతోందంటే అందుకు ఆర్థిక పారిశ్రామిక రంగాలలో నెహ్రూ వేసినటిష్టమైన పునాదులే కారణం.

(సమాప్తము.)

భారతసంకీర్ణ సమాజమే నెహ్రూ వారసత్వం

కేంద్ర విద్యా మంత్రి చాగ్లా ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబరు 17

ప్రపంచానికి కీ. శే. జవహర్‌లాల్ నెహ్రూ చేసిన గొప్ప సేవ భారతదేశములో బహుమతాలు తెగలు గల సమాజాన్ని నిర్మించి పోవడమని కేంద్ర విద్యామంత్రి ఎం సి. చాగ్లా అన్నారు.

అఖిలభారత శాంతిసంఘం ఆఫ్రికా ఆసియా సమైక్యతా సంఘము భారత శాఖ భారత సోవియట్ సాంస్కృతిక సంఘము సంయుక్త ఆధ్వర్యములో జరిగిన బహిరంగ సమావేశములో ప్రసంగిస్తూ నెహ్రూ వారసత్వము సర్వజనీనమైనదని దానికి ప్రతి బింబం వేటి భారత దేశమని అన్నారు. యీ సమావేశములో శ్రీమతి అరుణా ఆసఫలీ తమకు లెనిన్ శాంతి బహుమతి వల్ల వచ్చిన ధనమునుండి రూ. 51 వేలను నెహ్రూ స్మారకనిధికి ఇచ్చింది.

సోవియట్ యూనియన్‌లో ఇంతకు ప్రితము భారత రాయబారిగా పనిచేసిన కె. పి. ఎస్. మీనన్ నెహ్రూ వారసత్వము ఆధునిక విధానము సోషలిజం మతపాతిక రాహిత్యమన్నారు.

... .

సేద్యపు నీటి బావులకు విద్యుత్ సరఫరా

నల్లగొండ, నవంబర్ 17

పంచాయత్‌రాజ్ శాఖామంత్రి శ్రీ యం యన్. లక్ష్మీనరసయ్య గత వారములో చిన్నకొండూరులో సహకారసంఘ సప్తాహోత్సవాలకు అధ్యక్షత వహించిన సందర్భాన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలోని సేద్యపు నీటి బావులకు విద్యుత్ సరఫరా చేయబడునని వక్కాణించారు.

ప్రస్తుత కాటక పరిస్థితుల దృష్ట్యా ప్రతి అంగుళము వ్యవసాయ భూమిలోను పంట పండించుటకు కృషి చెయ్యాలని మంత్రి ఉద్బోధించారు.

రామన్నపేట పంచాయత్ సమితి అధ్యక్షుడు శ్రీ రమణారెడ్డి ప్రేక్షకులను అహ్వానిస్తూ సేద్యపు నీటి బావులను లోతుచేయుటకు ప్రభుత్వము రైతులకు తగు సహాయము చెయ్యాలని అభ్యర్థించారు.

... .

అంతర్‌కళాశాలల వ్యాస రచన పోటీ

అన్వరుల్ ఉలూమ్ కళాశాల పానింగ్ ఫోరంవారిచే

హైదరాబాద్, నవం 17

కొత్తమల్లేపల్లి అన్వరుల్ ఉలూమ్ కళాశాల ప్లానింగ్ ఫోరంవారు జాతీయ ప్రణాళికా సప్తాహ సందర్భాన ఒక అంతర్ కళాశాలల వ్యాస రచనపోటీ జరుపనిశ్చయించారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి సంబంధించిన కళాశాలల విద్యార్థులందరూ ఈపోటీలో పాల్గొనవచ్చు. వ్యాసరచన పోటీకి విషయము "జాతీయ అత్యవసరపరిస్థితిలో విద్యార్థుల పాత్ర" అని నిర్ణయింపబడింది. పోటీలో పాల్గొనదలచినవారు డిశంబరు 10వ తారీఖులోపుగా దరఖాస్తులు పంపుకోవాలి. తదితర విషయాలు కార్యదర్శి ప్లానింగ్ ఫోరం, ఎ. యు. కళాశాలనుండి తెలిసికొనవచ్చు.

హష్మత్‌పేటలో చాచా నెహ్రూ జయంతి

రాజేంద్రనగర్, నవం 17

లాజేంద్రనగర్ బ్లాకులోని హష్మత్‌పేట ప్రాథమికపాఠశాలలో 14వతేదీన విద్యార్థులు ఒక గదిని తోరణములతో మరియు చిత్రపటములతో అలంకరించి. భారత నేత మరియు మహానాయకుడైన శ్రీ "బాలల చాచానెహ్రూ" చిత్రపటమును పరమప్రియములయిన వారి గులాబీలతో మరి ఇతర పుష్పహారములతో అలంకరణ నేత్రోత్సవముగా జరిపిరి.

గ్రామ పెద్దలు విచ్చేసిన తదుపరి శ్రీయుత ఎన్. వెంకట రమణయ్య ప్రధానోపాధ్యాయులు మరియు శ్రీ చుక్క నర్సి లుగారలు భాత నేతకు గులాబి పుష్పములు సమర్పించిరి. మరి పూర్ణత్తీలు వెలిగించి నందేమాతరంతో ప్రార్థన జరిపిరి. నెహ్రూ గారి జీవిత చరిత్రను వారి ఆశయములు దేశాభ్యున్నతికై వారుచేసిన యావజ్జీవనకృషి మరియు బాలల యందుగల ప్రేమానురాగము మొదలగు వారి అమూల్య సందేశములను శ్రీ ప్రధానోపాధ్యాయులు శీర్షికలు మరియు శ్రీ టి. లక్ష్మీనారాయణ సర్‌పంచ్ గారలు ఉపన్యసించిరి శ్రీ ఎం. హరి కళల్ సహోపాధ్యాయుడు "నెహ్రూ చాచాకు జేజేలు" అను గేయమును బాలలచే పాడించిరి విద్యార్థులకు మిఠాయిపంచబడెను.

కేరళలో రక్షణనిధికి

కోటీ 9 లక్షలు వసూలు

తిరువేంద్రం, నవం 17

కేరళ రాష్ట్రంలో నవంబరు 14 వరకు అందిన దేశరక్షణనిధి విరాళాలు మొత్తం కోటి రూపాయల 9 లక్షలు ఉన్నాయి.

లేఖావళి

గోరాగారి ఉద్యమము

ఆర్యా!

శ్రీ గోపరాజు రామచంద్రరావుగారు ఇటీవల సంకల్పించినట్లు "పూలవ్యతిరేకోద్యమం" అనాలోచితమైనది. ప్రతివారు కాయగూరలను అధికంగా పండించవలసినదే. అత్యయిక పరిస్థితులలోనే గాక సాధారణ పరిస్థితులలో కూడా పమాతము ఖాళీస్థలమున్నవాటిని పెంచవలసినదే. ఎవరయినా అలా పెంచనివారుఉంటే వారికి ప్రబోధం చేయడం మంచిదే కాని పూల మొక్కలను పెంచడము తప్పుకాదు పూలు ప్రతినిత్యంపూజకు గాని (దేవేహారికి) స్త్రీలకు గాని అవసరం. వాటికికూడా ప్రతిగృహస్తుఎంతో కొంత వ్యయం చేయడం తప్పనిసరి. ఇవి పెంచడంవలన కూడా గృహస్తులకు కొంత ఆదాయ అవుతున్నది. ఇది కూడా పొదుపు ఉద్యమానికి స్వయం పోషకత్వానికి చేయూతనిచ్చేదే- యీ విషయం గోరాగారు విస్మరించే పూలచెట్లను పెంచడమే మహాపాపమనేరీతి ప్రచారం చేయడము సరికాదు. మనస్సుకు ఆహ్లాదాన్ని ఆనందాన్ని పూలు చేకూరుస్తాయి. అయా వ్యక్తుల సంస్థానాన్ని బట్టి ఈ ఆనందం పుటుంది.

స్త్రీలకు పురుషులకు కాయగూరలు గుత్తులను పూలకు మారుగా వాడమని అన్నారు శ్రీ గోరాగారు. ఒకవైపున కాయగూరల వినియోగం అధికంగా ఉపయోగించుమని చెబుతూ, మరోవైపున వాటిని ఈ రీతిన వ్యర్థం చేయడం, తినవలసినవాటిని కొప్పులోతురిమి నిరుపయోగం చేయడం అధికాహారోత్పత్తి ప్రయోజనానికే భంగకరము- పైగా బెండ, చిక్కుడు, బీరకాయలను తలలో పెట్టడం అసహ్యం కూడా. అన్నానికి బదులు నున్నం తినమనడం ఎలాంటిదో ఇదీ అలాంటిదే. దీనివలన కాయగూరలు వ్యర్థమవడం వినా మరేమీ జరుగదు ఈరోజులలో ఇలా కాయగూరలు తినడానికివీలులేకుండా పాడు చేయడం సరికాదు.

తమఉద్యమ సందర్భంలో ప్రారంభకులుగా వచ్చే ప్రముఖులకు బెడకాయల దండలు, కంకాయమాలికలు, చిక్కుడు గుచ్చాలు, గుడ్లు, చేపలు, దండలుగా కట్టి మెలో వేయడలచడం కూడా అనుచితమైన విధానమే కాగలదు. మాంసము తినేవారికి వాడుముల్లు మెడలో వేసినట్లే. గుడ్లు చేపలు చాలా మంచికి ఆహారం. వీటిని మాలలుగా వేయడం అనాహారాన్ని వృథా పుచ్చడమే కాగలదు యే కొందరికి ఆహారాన్నయినా వారికి దక్కకుండా పాడుచేయడమే అవుతుంది. ఇదికూడా అధికాహారోత్పత్తి పథకరీత్యాభంగకారే. గోరాగారైనా వీటిని స్వీకరించినట్లయితే ఒక పూట ఆహారాన్ని ఆదాచేసినట్టు.

గోరాగారు మంచి ఆలోచనాపరులు. ఆవేశపరులు, భావుకులు. కాని వారిసూచనలు చేష్టలు అనుసరించేవిగా వుండకపోవడం బాధాకరం.

'అతి సర్వత్ర వర్జయేత్' అని అనడముకన్న గోరాగారి ఈఉద్యమము గురించి చెప్పవలసినది మరిలేదు.

విజయవాడ-2 డాక్టరు
17-11-1965 ప్రకాశరావు కళాపతి

బోయిగూడలో అక్రమ సారా పాపులు

ఆర్యా!

రాజధాని నగరములోని బోయిగూడ కమాన్ చుట్టు ప్రక్క ప్రాంతాలైన పెద్దకాలనీ కమాన్ బయటి ప్రాంతాలలో "గుడంబా సారా" దుకాణాలు రోజురోజుకు విపరీతంగా పెరిగిపోవుచున్నవి. ఈ దుకాణాలు ప్రభుత్వానుమతి పొందినవి కావని స్పష్టంగా తెలిపోయింది.

ఈగుడంబా వ్యాపారులు ఆరోగ్యానికి హానికరమైన పదార్థాలు (పొగాకు; స్పిరిట్టు; మురుగుబెల్లము) మొదలగు పదార్థాలతో తయారు చేయబడిన అక్రమ దొంగసారాను బహిరంగంగా మధ్యరాత్రుల వరకు విక్రయించుచున్నారు. దీనివలన పేద అమాయక ప్రజల జీవనాలకు తీవ్రకష్టనష్టాలుసంభవించుచున్నవి. ఈదుకాణాలపై ఎక్సైజ్ అధికారులు ఏవిధమైన చర్యలుతీసికోవడము లేదు

ఈ గుడంబా సారా మిక్కిలి చౌకధరకు లభించుటచే ప్రజానీకం దానాశలే కావు; ప్రతిరోజు పోట్లాటలు కూడ జరుగుచున్నవి. ఈ గుడంబా సారా పేద ప్రజల ప్రాణాలకు ప్రమాదంగా పరిణమించింది. ఈసారా పుచ్చుకొన్నవారు దారిన వెళ్ళేబాటసారులకు; పరిసర ప్రాంత ప్రజలకు నానాకష్టనష్టాలు కల్పించుచున్నారు ఈఅక్రమగుడంబా పాపాయి దుకాణాలను తనిఖీచేసి వెంటనే బాధ్యత గల ఎక్సైజ్ అధికారులు తొలగించాలని కోరుచున్నాము.

హైదరాబాద్ - 1 ఇట్లు
శ్రీ హరి
టి. బి. ఆర్:

నల్లగొండలో వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనుటకు మంత్రి సలహాలు

నల్లగొండ, నవంబరు 17

పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ టి. వి. రాఘవులు నల్లగొండలో ఉద్యోగులు, ఉద్యోగేతరుల సమావేశములో గతవారము మాట్లాడుతూ వ్యవసాయము వర్షాలు వాతావరణముతో జూదముగా పరిగణిస్తున్నదని కాబట్టి ఉన్న నీటి వనరులతోనే అధికాహారోత్పత్తికి కృషి చెయ్యాలని సలహా నిచ్చారు

ఎరువుల కొంత దృష్ట్యా రైతులు కంపోస్టు ఎరువులకు ప్రాముఖ్యతనిచ్చి వాటిని విరివిగా తయారు చెయ్యాలని కూడా మంత్రి సలహా ఇచ్చారు.

భూమి శిస్తు విషయములో తెలివి పద్ధతి ఏర్పాటు చేయుటలో ముఖ్య ఉద్దేశము ధాన్యము కొలతగానుండు ప్రదేశములకు, అదనముగా పండించు ప్రదేశములను: ధాన్యము సరఫరా చేయడమేనని ఈప్రభుత్వ విధానానికి రైతులుమద్దతువ్వాలనిమంత్రిగారు జిల్లాకలెక్టరు శ్రీ వై. నారాయణమూర్తి మంత్రిని ఆహ్వానిస్తూ జిల్లాలోనిబుతపరిస్థితులనువిశదీకరించారు

జిల్లాపౌర రక్షణ సంఘము ఇప్పటికప్పుడే మూడు దఫాలు సమావేశమై ప్రస్తుత పరిస్థితుల నెదుర్కొనుటకు సాధనోపాయాలు పరిశీలించారు.

వాస్తు శాస్త్రంలో ఆంధ్రప్రదేశ్ డిప్లొమాల గుర్తింపు

న్యూఢిల్లీ, నవంబరు 17

హైదరాబాదులోని ప్రభుత్వవాస్తు శాస్త్ర కళాశాలలో చదువుకొన్న విద్యార్థులకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్యా వ్యవహారాల, శిక్షణ మండలి 1960 నుంచి వాస్తు శాస్త్రములో ఇస్తున్న డిప్లొమాను కేంద్ర ప్రభుత్వము కిందట ఉన్నతోద్యోగాలలో చేర్చుకొనే నిమిత్తము శాశ్వతాలికముగా గుర్తించాలని భారత ప్రభుత్వము నిర్ణయించింది. పాంకేతిక, వృత్తివిద్యార్థుల తల నిర్ణాయకమండలి సిఫార్సుపై ఈ నిర్ణయము తీసుకోవడము జరిగింది. ఈ శిక్షణ మండలి 1959లో ఇచ్చిన డిప్లొమాలనుకూడా శాశ్వతాలికముగా గుర్తిస్తారు.

వీరేశలింగంగారి జీవిత చరిత్ర

ఆర్యా!

కందుకూరి వీరేశలింగం [illegible] తెలుగుగారి [illegible] ముల్లో జరుపుకొండారు [illegible] కాని భారత దేశములో ఇతర భాషా ప్రాంతాలలో వీరిపేరు అతగా తెలుసునని చెప్పలేము. ఈ కొరత కొంతవరకైనా తీర్చే ఉద్దేశ్యముతో వీరి జీవిత చరిత్రను ఆంగ్లములో ప్రచురించటానికి భారత ప్రభుత్వానికి చెందిన ప్రసారణ విభాగంవారు పబ్లికేషన్స్ డివిజన్ గవర్నమెంట్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
సమాచార పౌర సంబంధశాఖ, హైదరాబాదు
మద్రాసు సాంస్కృతిక బృందం

"నృత్యాంజలి"

1965 నవం. 19 తేదీన సా. 6-30 గం.కు

గాంధీభవనం ఆడిటోరియంలో

సమర్పించు

సంగీత, నృత్య ప్రదర్శన

ప్రవేశ రుసుం రు. 1/-

టికెట్లు దిగువచోట్ల లభించును:
1. సమాచార, పౌర సంబంధశాఖ, హైదరాబాదు.
2. గాంధీభవనం ఆడిటోరియం 19-11-65 తేదీన సా॥ 5-00 గంటలనుండి....

ఆంధ్ర ఆయుర్వేద బోర్డు

ప్రకటన

పది సంవత్సరముల వైద్యానుభవముపై ప్రాక్టీసునర్లను రిజిష్టరు చేయుట ది 31-5-1965 నుంచి ఆంధ్ర ఆయుర్వేద బోర్డు నిలుపుదేసినదనియు, 31-5-1965 తరువాత అదే పది సంవత్సరముల వైద్యానుభవముపై యితర రాష్ట్రములలో రిజిష్టరైన వైద్యులు ఆంధ్ర ఆయుర్వేదబోర్డుతో "ట్రాన్స్‌ఫర్ రిజిస్ట్రేషన్ పొందనేరరనియు, యికముందు ఈ బోర్డుచే గుర్తింపబడిన సంస్థలలో చదివిన పట్టభద్రులే రిజిష్టరు కాబడగలరనియు, యితర రాష్ట్రములందలి ఆయురాష్ట్రీయ శుశ్రూషత్వములచే గుర్తింపబడిన సంస్థలలో చదివి ఉత్తీర్ణులైనవారే రెసిప్రోకల్ పద్ధతిన రిజిష్టరు కాబడగలరనియు స్పష్టముగా అందరికి యిందుమూలమున తెలియచేయడమైనది.

ఆంధ్ర ఆయుర్వేద రిజిస్ట్రేషన్ చట్టము (అక్టు XXVI ఆఫ్ 1956) ప్రకారము ఆంధ్రదేశంలో ప్రాక్టీసుచేయగోరువారెవరైనను ఆంధ్ర ఆయుర్వేదబోర్డుతో రిజిస్ట్రేషను పొందనిదే ప్రాక్టీసు చేయరిలేరు. అట్లు రిజిష్టరుగాక ప్రాక్టీసుచేయువారిపై చట్టమునందలి 89 వ సెక్షన్‌ను అమలుపర్చుతూ ప్రభుత్వము ది 17-10-62 తేదీన ప్రకటించిన నోటిఫికేషన్ ప్రకారము శిక్షార్హులగుదురు.

మోతీనగర్,
హైదరాబాద్-2
ది 11-11-1965

రిజిష్ట్రారు

పోలీస్‌నుండి సేకరించిన అపురూపమైన వస్తువులు
సేకరణదార్లు మరువకండి ఆబిడ్ రోడ్ మూసా బిల్డింగ్‌లో
21.11.65 ఆదివారం 22.11.65 సోమవారం
ఉ॥ 10.0 గం. రెండు రోజులు

గొప్ప వేలం

క్యూరియోస్ పూర్వపు వైభవా, ఫ్రెంచి, ఇస్తంబుల్ వాసెస్, పాలరాయి, కంచు విగ్రహములు, కింగ్స్ పేటెంట్ మరియు ఇతర ఇంగ్లీష్ కట్లరీ, బాకారీ, గ్లాస్‌వేర్, ఇ. పి. వేర్, ఆస్టర్స్, ఫ్రెంచి చాందిలరీలు, బ్యాక్టెట్స్, ఇంగ్లీష్ ఫిట్టింగ్స్, ఇంగ్లీష్, పర్షియన్ తివాచీలు, డ్యూరీలు మరియు మంచి పనితనంగల ఫర్నిచర్ అమ్మకమునకు రెండు రోజులముందు తనిఖీ.

కె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్, ఫోన్: 41849

6 వ సంయుక్త వారం
రంగులలో అనుమానాస్పద సన్నివేశాలతో మనోహరంగా చిత్రీకరించిన మహత్తర మనోజ్ఞ గాథాచిత్రం
ప్రసాద్ ప్రొడక్షన్స్:

* ఇల్లాలు * (కలర్ బ్లాక్ & వైట్)

దర్శకత్వం, ఎడిటింగ్: ఎ. సంజీవ్‌రావు
సంగీతం: కె. వి. మహదేవన్
పర్యవేక్షణ: ఎల్. వి. ప్రసాద్
కథ, సంభాషణలు: ముళ్ళపూడి వెంకటరమణ

తా॥ మాతిన నటుడు కె. వి. సంగేశ్వరరావు, గీతాంజలి, ప్రభాకరరెడ్డి, చలం, రామకృష్ణ, చదలవాడ, అల్లురామలింగయ్య, వాసంతి, నిర్మల మున్నగువారు.

కమల్-హైదరాబాద్ రాజేశ్వర్-సికింద్రాబాద్
రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30
3వ వారం శ్రీ నివాస్—వరంగల్
-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

నేడే చూడండి: నేడే చూడండి
అంజలీదేవి సమర్పించు చిన్నీ బ్రదర్స్ వారి:

* సతీ సక్కుబాయి *

తా॥ అంజలీదేవి, రంగారావు, శాంతారావు, సూర్యకాంతం, గుమ్మడి, రేలంగి, గిరిజ.

సాగర్ హైదరాబాద్ — అంజలి సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30 — ఆటలు: 2-15, 6-00, 9-30
మరియు లక్ష్మి-వరంగల్
—వాణి రిలీజ్



హైదరాబాద్-ఎ

శుక్రవారం నవంబర్ 19

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా 7-15 లలిత సంగీతం: బృందగీతి, 7-20 గాంధీమార్గము, 7-45 నందా లాల్ ఘోష్: సరోద్, 8-00 అం-వా, 8-15 సంకీర్తనం. 8-30 పి. పూర్ణచంద్రరావు, 9-00 ప్రసార సమాప్తి.

11-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే), 2-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, (విజయవాడ నుండి రిలే), 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1-30అం-వా, 1-40హిం-వా, 1-50 తె-వా, 2-00 చిత్రసీమ, 2-10 ఉ-వా, 2-20 సుమతీ ముటాట్కర్, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం, 6-00 అం-వా, 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ), 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుతాంశం, 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి, 7-00 తె-వా, 7-15 దీక్ష,ధరలు, 7-30 హైదరాబాద్ బివరి, 8-40 ఢిల్లీ నుండి రిలే, 8-50 పార్లమెంటులో నేడు, 8-55 వస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 ప్రాంతీయ సేన రూపకం (తెలుగు), 10-00 లీలాకాయంఖానీ: ఖయాల్, 10-30 అం-వా, 10-35 ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

89.42 మీ (3355 కిలోసై)
(హైదరాబాదు మాత్రమే)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వరె. 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాదు ఎ వరె, 9-00 ప్రసార సమాప్తి.

11-45 హైదరాబాద్ ఎ వరె, 12-05 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 హైదరాబాదు ఎవరె, 2-10 గోసమ్మధ, 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాదు ఎ వరె. 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వరె, 7-30 జయభేరి రూపకము (తెలుగు), 7-45 మాలతీ పద్మనాభరావు ఎం. శేషవరావు: వయొలిన్, వి-ఎస్- లక్ష్మీనారాయణన్: మృదంగము, 8-40 హైదరాబాద్ ఎ వరె 9-15 ఆంగ్లములో, 9-30 హైదరాబాదు ఎ వరె, 10-00 పి పూర్ణచంద్రరావు, 10-30 హైదరాబాదు ఎ వరె, 10-35 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: (హైదరాబాద్ నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 విరామ సంగీతము, 7-20 గాంధీమార్గము, 7-45 షేర్ మదీనా సాహెబ్, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హైదరాబాద్ వరె, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 11-45 మాధ్యమిక పాఠశాలలకు, 12-05 రాష్ట్రగానం: 12-15 వార్తలు - వాణిజ్యం 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి, 1-30అం-వా, 1-40హిం-వా, 1-50 తె-వా, 2-00 ప్రసారసమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 హైదరాబాదు వరె. 6-00 అం-వా, 6-05 ప్రకటింపబడును, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 వస్తుతాంశము (హైదరాబాద్ నుండి రిలే), 6-30 గ్రామస్థుల రేడియోగోష్ఠి (హైదరాబాదు నుండి రిలే), 7-00 తె-వా, 7-15 విశేషాలు, ధరలు, 7-30 జయభేరి రూపకము, (హైదరాబాద్ నుండి రిలే), 7-45 సంగీత కచేరీ, 8-55 వస్తుతాంశము, 9-00 అం-వా, 9-15 ఆంగ్లములో, 9-25 విరామసంగీతము, 9-30 ప్రాంతీయ సైనిక దినోత్సవము (హైదరాబాదు నుండి రిలే), 10-00 షేక్ మదీనా సాహెబ్, 10-30 అం-వా, 10-35 ప్రసారసమాప్తి.

....×

మళ్ళీ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు కింబాకే ఆహ్వానం

బ్రాజ్‌విల్, నవం 16

కాంగో పార్లమెంటు విశ్వాసము పొందలేక పతనమైన ఎవరెస్టు కింబా ప్రభుత్వముస్థానే నూతనప్రభుత్వాన్ని యేర్పాటు చేయవలసిందిగా కాంగో అధ్యక్షుడు జోసెఫ్ కసావుబూ తిరిగి నేడు ఎవరెస్టు కింబానే ఆహ్వానించాడు. కింబా అందుకు అంగీకరించాడు.

ఆరుగురు పోలీసులూ ఇద్దరు గ్రామస్థులూ

పాక్ సైనికులపై విజయం సాధించిన భుట్టోస వాలా సైనికుల వీరగాథ

భుట్టోస్ వాలా జైసాల్మర్ జిల్లాలో సరిహద్దున ఉన్న చిన్న గ్రామం, ఈ గ్రామంలోని ప్రజలంతా ముస్లిములే. వీరిని భుట్టా ముస్లిములు అంటారు. ఇంతకు ముందు ఈ గ్రామం గురించిగానీ, ఈ గ్రామ ప్రజల గురించిగాని ఎవరికీ తెలియదు.

కాని ఇప్పుడా పరిస్థితి మారిపోయింది. గత సెప్టెంబరులో ఒక రోజు రాత్రి పాక్ సైనికులు హఠాత్తుగా జరిపిన దాడిని ఈ గ్రామంలోని కొద్ది మంది పోలీసులు తిప్పికొట్టడం జరిగింది. పాక్ సైనికులు మరతుపాకులు, స్టెన్ తుపాకులలో పెద్ద ఎత్తున కాల్పులు జరుపుతున్నా మన పోలీసులు భయపడక శత్రువులను ప్రతిఘటించారు. ఈ గ్రామంలోని చౌకీలో ఒక హెడ్ కానిస్టేబులు, ఆరుగురు కానిస్టేబుళ్లు, ఒంటెల దళానికి చెందిన మరో అయిదుగురు పోలీసులు మాత్రమే ఉన్నారు పాక్ సైనికులు అధిక సంఖ్యలో ఈ గ్రామంపై దాడి చేశారు. ఈ గ్రామ ప్రజలంతా ముస్లిములు గనుక ఈ గ్రామాన్ని, ఆ పరిసర ప్రాంతాలను బహు సులభంగా ఆక్రమించుకోవచ్చునని పాకిస్తాన్ భావించింది కాని పాకిస్తాన్ ఆశలు అడియాసలుఅయ్యాయి. దేశ భక్తులైన ఈ గ్రామ ప్రజలు పాక్ దుండగులను తరిమివెయ్యడంలో భారత పోలీసు దళానికి సకాలంలో సరియైన సహాయం చేశారు.

ఆరోజు రెల్లవారుజామున మూడు గంటలకు ఆ చౌకీ ముందు గస్తీ తిరుగుతున్న పోలీసు ఖనాఖ్‌సింగ్ సరిహద్దుకు అవతలివైపున పాక్ సైనికుల సంచలనం గమనించాడు. వెంటనే ఇతర పోలీసులను హెచ్చరించాడు. ఇంతలో గ్రామ నాయకుడు జీజన్ ఖాన్ పరుగెత్తుకొంటూ అక్కడకు వచ్చి పాక్ సైనికులు దురాక్రమణ సన్నాహాలను గురించి వివరించి ప్రమాదం రానున్నదని హెచ్చరించాడు. ఆ సరికే పాక్ సైనికులు మన స్థావరంపై కాల్పులు ప్రారంభించారు. ఒక పాక్ సైనిక దళం, అనేక మంది ముజాహిద్‌లూ ఈ దాడిలో పాల్గొన్నారు. వారు మన స్థావరానికి మూడు వైపుల కాపువేసి కాల్పులు జరపడం ప్రారంభించారు. వారు కావాలనే నాల్గవ వైపు కాపు వెయ్యలేదు. మన పోలీసులు అటునుంచి పారిపోడానికి ప్రయత్నిస్తారేమో కాల్చి చంపవచ్చునని వారి ఉద్దేశం. కాని పాకిస్తాన్ ఈ విషయంలో తప్పుడు అంచనాలే వేసింది. శత్రువుల కాల్పులు చూచి పారిపోయే భీరువులు అక్కడ ఎవ్వరూలేరు. భారత పోలీసులు తమ దగ్గర పాతకాలపు రైఫిళ్లు మాత్రమేఉన్నా నిర్భయంగా శత్రువులను ఎదుర్కొన్నారు. హెడ్ కానిస్టేబుల్ లూన్‌సింగ్ మన పోలీసులకు నాయకత్వం వహించాడు. ఆయన సమయస్ఫూర్తి ప్రదర్శించి తుపాకులు వెంట వెంటనే క్షణం విరామం లేకుండా కాల్చమని ఇతర పోలీసులను ఆదేశించారు. ఫలితంగా మన పోలీసుల దగ్గర కూడా ఆధునికమైన ఆటోమెటిక్ ఆయుధాలు ఉన్నాయని పాక్ సైనికులు భ్రమపడ్డారు. ఈ పోరాటంలో లూన్‌సింగ్‌కు తీవ్రమైన గాయాలు తగిలాయి. అయినా అతను లెక్క చెయ్యక కాల్పులు జరుపుతూ శత్రువులు ముందుకు రాకుండా అరికట్టాడు. ఉదయం 7 గంటల దాకా పోరాటం కొనసాగుతూనేఉన్నది. ఉన్న కొద్ది మంది పోలీసులలోనూ ముగ్గురికి గాయాలు తగిలాయి. దగ్గర ఉన్న తుపాకీమందు కూడా తక్కువైపోయింది. పరిస్థితిని గమనించి ఇద్దరు పోలీసులను దగ్గరలో ఉన్న ఇతర స్థావరాలకు వెళ్ళి మందు గుండు సామగ్రులనూ, సైనికులనూ తీసుకొని రావలసినదని ఆదేశించాడు. శత్రువులకు ఈ విషయం తెలియనీయకుండా తుపాకులతో కాల్పులు జరుపుతూ పోరాటం కొనసాగించాడు. ఈ పోరాటంలో మన స్థావరానికి అతి సమీపంలోకి వచ్చిన ఏడుగురు పాక్ సైనికులను ఆయన హతమార్చాడు. ఇంతేకాదు పాక్ సైనికులు ముందుకురాకుండా మరో ఎత్తు వేశాడు. శత్రువులకు వినిపించేలా పెద్దగా అరుస్తూ భారత సైనికులకు కబురు వెళ్ళిందనీ, కొద్దిక్షణాలలో వారు వస్తున్నారనీ దగ్గర ఉన్న మందుగుండు సామగ్రి మూడు రోజుల దాకా సరిపోతుందనీ ప్రకటించాడు. ఈ విషయాలు మన పోలీసులకు తెలియచేస్తున్నట్లు నటించాడు.

ఇతనిలో అదృష్ట వశాత్తు అక్కడికి 12 మైళ్ల దూరంలో ఉన్న బుల్లి అనే స్థావరం నుంచి సహాయం అందనున్నదనీ, అక్కడ నుంచి భారత సైనికులు క్షణాలలో వస్తున్నారనీ, జమల్ ఖాన్ జీజాఖాన్ అనే ఇద్దరు గ్రామస్థులు వచ్చి చెప్పడంతో మన పోలీసులకు కొత్త ఉత్సాహం కలిగింది. ఆ గ్రామస్థులు ధైర్యంగా ముందుకువెళ్ళి నేలకూలిన పాక్ సైనికుల ఆయుధాలను సేకరించి తీసుకొని వచ్చి మన పోలీసులకు అందచేశారు. ఈ ఆయుధాలతో మన పోలీసులు కాల్పులు ప్రారంభించగానే పాక్ సైనికులు పారిపోయ్యారు.

ఉపాధ్యాయుని అత్యాచారం

భువనగిరి హైయరు సెకండరీ స్కూలులో

భువనగిరి, నవంబరు 17

18 నవంబరు రోజున భువనగిరి హైయ్యర్ సెకండరీ స్కూలులో మున్నెన్నడూ జరుగని సంఘటన జరిగింది. మాస్టారుంపల్లి గ్రామానికి చెందిన ఎ. సత్యయ్య అనే విద్యార్థి మరియొక విద్యార్థి వినాయకచారి యిద్దరు ప్రాక్టికల్ క్లాస్‌లో ప్రయోగపరీక్షలన జరుగుచున్నసందర్భములో ఘర్షణకు దిగ్గారు. ఇట్టి విద్యార్థుల ఘర్షణను సబ్‌జెక్టు ఉపాధ్యాయుడు ప్రధానఉపాధ్యాయునకు విన్నవించిరి. ఘర్షణపడిన యిద్దరి విద్యార్థులను పిలిపించి గదిలోతీసి ఎ సత్యయ్య విద్యార్థుని కర్రతో దెబ్బలుకొట్టసాగెను. ఇట్టి దెబ్బలవ్ చూచి వినాయకచారి విద్యార్థి తప్పించుకొని పారిపోయినాడు. దెబ్బలను భరించుకొనలేక, రోదనచేయగా మొత్తము తరగతులలో వున్న విద్యార్థులువచ్చి మూలుగుచున్నవానిని తోలుకొని పట్టణ పోలీసు స్టేషనుకు తీసుకవెళ్ళి సబ్‌ఇన్స్పెక్టరుకు రిపోర్టు యివ్వగా ఎ సత్యయ్యను వైద్య సహాయము కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి పంపినట్లు తెలిసింది. ఈ చర్య వల్ల విద్యార్థులు ఆందోళనచెందుతున్నారు. ఈ ప్రధానఉపాధ్యాయుడు అనేక సార్లు ఈ విధంగానే ప్రవర్తించినట్లు విద్యార్థులు చెప్పుచున్నారు

బంగారు బాండ్ల పెట్టుబడిదార్లకు ప్రభుత్వ సదుపాయాలు

హైదరాబాదు, నవంబరు 17

ప్రతి కుటుంబము తమకున్న బంగారంలో కొంతభాగాన్ని సంతోషముగా రక్షణనిధికి పెట్టుబడిపెట్టి దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుతారని నాను పూర్తిగా విశ్వసిస్తున్నానని మనరాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కె.బ్రహ్మానందరెడ్డి తన నమ్మకాన్ని వెలిబుచ్చారు.

గతమాసపు ఆంధ్రప్రదేశ్ మాసపత్రికలో ముఖ్యమంత్రి "స్వాతంత్ర్యమునకు బంగారము" అను శీర్షికకింద ఒక వ్యాసమును వ్రాస్తూ సాధారణముగా దేశములోని అనేక వ్యక్తులవద్ద కొద్దో గొప్పో బంగారమున్నదని అంచనా ప్రకారము దేశములో ప్రస్తుత రేటు ప్రకారము 8750 కోట్ల విలువగల 800 మిలియన్ల గ్రాముల బంగారము ఉన్నదని తాను పేర్కొనినట్లుగా తెలిపారు ఎడతెగని పాకిస్తాన్ దురాక్రమణ వైనీయులు ఇటీవలి తెరిదింపుల వల్ల మనము ఎల్లప్పుడుఅప్రమత్తులమై మెలగాలి. లేనియెడల మన స్వాతంత్ర్యమునకు భంగముకలుగును. భారతీయులకు బంగారముపై ప్రేమఉన్నప్పటికి దేశస్వాతంత్ర్యం ప్రమాదపరిస్థితిలో ఉన్నప్పుడు స్వాతంత్ర్యంకొరకు మనము బంగారమును వదలుకొనుటకు వెనుకాడరాదని ఆయన తెలిపారు.

ఇంతకుపూర్వము ఏర్పాటు చేసిన రెండురకములయిన యుద్ధబుణాలను విశదీకరిస్తూ ప్రధాని రేడియో ప్రసంగములో వెల్లడిచేసిన విషయాన్ని ప్రజలు జ్ఞప్తికి తెచ్చారు. ఈ ప్రసంగములో ప్రధాని జాతీయ కార్యక్రమాలకు ప్రజలుబంగారాన్ని పెట్టుబడి పెట్టాలని కోరారు. ఇది ఒక కొత్తపథకం. దీని ప్రకారం ప్రజలు బంగారాన్ని కాని బంగారుఆభరణాల్ని కాని ఇవ్వవచ్చు. స్టాండర్డు బంగారం ప్రకారం దీనికిమ్మత్తు నిర్ణయించి ప్రజలకు ఈ పెట్టుబడిని వాపసుచేయునపుడు స్టాండర్డుబంగారంలోనే ఇవ్వబడును. ఈ పెట్టుబడిదార్లకు స్టాండర్డు బంగారం వన్నెలోనే ఆభరణాలు చేసికొనుటకు అనుమతి ఇవ్వబడును. ఈ బంగారం ప్రభుత్వముపద్ద ఉన్నంతకాలము సంవత్సరానికి ప్రతి 10 గ్రాముల బంగారానికి రెండు రూపాయలు వడ్డీరూపముగా ఇవ్వబడును. ఈబంగారుబాండ్లను మార్చిడి చేసికోవచ్చు. ఆదాయపు పన్నుల విషయములో కొంత సదుపాయాలు కలుగజేయబడును. ఈ పెట్టుబడిదార్లలో ఎవరైనా బంగారము కంటోలు నిబంధనలకు, ఆదాయపుపన్నుసిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించియుండిన అట్టివారిపై ఏలాటి చర్యతీసికోబడదు అట్టివారిపేర్లు కూడా వెల్లడి చేయబడవు. ఈవిధంగా ఈ పెట్టుబడికి ఇంతకుపూర్వపు రెండు రక్షణ నిధి బుణాలకు చాలా తేడాయున్నది.

వేరుసెనగడిప్పలనుంచి అట్టలు తయారీ

ఇండియాలో కర్మాగారం నెలకొల్పే ఆలోచన

లండన్, నవం 17

భారతయువకర్షక సంఘం సహాయ కార్యదర్శి శ్రీ బి. జె. తివేదీ బిటనులో పర్యటన ఫలితంగా వేరుసెనగ డిప్పలనుంచి భవన నిర్మాణానికి ఉపయోగపడే అట్టలను తయారు చేసే కర్మాగారాన్ని ఇండియాలో నెలకొల్పే కృషి జరుగుతున్నది. శ్రీ తివేదీ ఇట్లా తెప్పారు.

"బిటన్ లోని యువకర్షకులతోనూ, కామన్ వెల్తులోని ఇతర దేశాలలోని యువకర్షకులతోనూ సంబంధాలు పెట్టుకొనవలెనని ఇండియాలోని రెండువందల మంది యువకర్షకులు ఉత్సాహపడుతున్నారు. ఇట్టి సంబంధాల ఫలితంగా పరస్పర ప్రయోజనాలు కలగడము మాత్రమే కాక రాజకీయ, సాంఘిక రంగములలో కూడా సత్సంబంధాలేర్పడే అవకాశముంటుంది."

శ్రీ తివేదీ బిటనులో యువకర్షక క్లబ్‌లనూ,వ్యవసాయ శాఖదాలనూ సందర్శించుతున్నారు. ఇండియాలో సుమారు 6,000 యువకర్షక క్లబ్‌లున్నవి. వాటిలో సుమారు రెండువందల మంది సభ్యులున్నారు. బిటన్‌లోని యువకర్షకులతో మాత్రమేకాక కామన్ వెల్తులోని ఇతర దేశాలన్నింటిలోని యువకర్షకులతోనూ స్నేహ సంబంధాలనేర్పాటు చేసుకోవాలని తమ సంఘం యత్నించుతున్నదంటూ శ్రీ తివేదీ ఇట్లా చెప్పారు "వ్యవసాయం గురించిన సమస్యలను పరస్పర అవగాహన ఉంటే చాని మంచిఫలితాలు రాజకీయ, సాంఘిక రంగములలో కూడా వ్యక్తమవుతవి."

"వేరుసెనగ అట్టల"కర్మాగారం

వేరుసెనగ డిప్పలను ఉపయోగించి భవన నిర్మాణానికి ఉపయోగపడే కర్మాగారాన్ని ఇండియాలో నెలకొల్పే సంగతిని తమ సంఘం ఆలోచించుతున్నదంటూ శ్రీ తివేదీ ఇట్లా చెప్పారు. అట్టల తయారీకి వేరుసెనగ డిప్పల విప్పిని ఉపయోగించే అవకాశాలు చాలా ఉన్నవి తరకం అట్టలను తయారుచేసే పద్ధతి బిటన్‌లోని టాపికల్ ప్రొడక్ట్స్ ఇన్‌స్టిట్యూట్ పరిశోధనల ఫలితంగా రూపొందినది. ఆసంస్థకు వెళ్ళి ఇండియాలో ఇట్టి కర్మాగారాన్ని నెలకొల్పడానికి గల అవకాశాలను అక్కడి అధికారులతో చర్చించినాను.... మొత్తం వేరుసెనగ కాయలలో మూడోవంతు డిప్పలుంటవి. ఇండియాలో ఇంధనంగా వేరుసెనగ డిప్పల వాడకం కొంత జరుగుతున్నా. చాలా భాగం వృథా అవుతున్నది.

సాంకేతిక సహాయం

"కర్మాగారాన్ని నెలకొల్పాలనే నిర్ణయం జరిగితే బిటన్ నుంచి సాంకేతిక సహాయము కోరే అవకాశముంటుంది. భవన నిర్మాణానికీ, కర్మాగారాల నిర్మాణానికీ పెట్టెలను తయారు చేయడానికీ, భవనముల పైకప్పుగానూ ఈరకం అట్టలను ఉపయోగించవచ్చు.

"బిటన్‌లో ఎక్కడికి వెళ్ళినా భారతదేశం ఎదుర్కొంటున్న సమస్యలపట్ల సహానుభూతి సహాయపడవలెననే దృష్టి ద్యోతకమైనవి-ముఖ్యముగా అధికారులూ, సాంకేతిక నిపుణులలో చాలా సద్భావం కనిపించినది. బిటన్‌తో, కామన్ వెల్తుతో మాకు సన్నిహిత దృఢ సంబంధాలున్నవి."

డా॥ బి. ముఖర్జీ ప్రసంగాలు

హైదరాబాదు, నవం 17

ఉస్మానియా విశ్వవిద్యాలయము వారి ఆధ్వర్యాన చిత్తరంజన్ జాతీయ పుట్టుకురుపు పరిశోధన కేంద్రం డైరెక్టరు డాక్టరు బి. ముఖర్జీ కింద పేర్కొనిన మూడు విషయములపై మూడు ప్రసంగాలు చేస్తారు. (1). భారత విచిత్ర ఓషధి నావోళ్ళియా, (2). ఓషధులు మానవుని మెదడు, (3). పుట్టుకురుపు చికిత్సలో భారతీయ ఇతర ఔషధాలు.

మొదటి ప్రసంగము ఈనెల 14వ తేదీ మధ్యాహ్నము 12 గంటలకు సుల్తాన్ బజార్‌లోని ఉస్మానియా వైద్య కళాశాల మెడికల్ సైన్సెస్ విభాగమందు జరుపబడును. ఈ సమావేశానికి మెడిసన్ డీన్ డా॥ బి. కె. నాయక్ అధ్యక్షత వహిస్తారు.

రెండవ ప్రసంగము అదే దినము మధ్యాహ్నము 3 గంటలకు గాంధీ వైద్య కళాశాలలో ఏర్పాటు చేయబడును. ఈ సమావేశానికి ఈకళాశాల ఫార్మకాలజీశాస్త్ర ఆచార్యులు డా॥ పూర్ణచంద్ సిరోదయ అధ్యక్షత వహిస్తారు.

మూడవ ప్రసంగము ఈనెల 19వ తేదీ మధ్యాహ్నము 12 గంటలకు రెడ్‌హిల్స్‌లోని క్యాన్సర్ ఆస్పత్రి రేడియం ఇన్‌స్టిట్యూట్‌లో జరుపబడును. ఆస్పత్రి సూపరింటెండెంట్ డా॥ సైదాలి ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

ఇండియా అణుబాంబుల ఉత్పత్తి చేయాలి

హిందూ మహాసభ నాయకుని ప్రకటన

కాన్పూర్, నవంబర్ 17

అఖిల భారత హిందూ మహాసభ కార్యదర్శి బిజీ నారాయణ బిజేష్ అణుబాంబులను భారత దేశం ఉత్పత్తి చేయాలని తమ పార్టీ కోరుతున్నదని భారత సైనిక దళాలకు ఆధునిక ఆయుధాలు ఉంటేనే అవి దేశ స్వాతంత్ర్యాన్ని సరిహద్దులను సమర్థముగా రక్షించగలవని అన్నారు. ఇతర రాజ్యాలు అణ్వాయుధాల విసర్జిస్తేనే భారత దేశము అణు ఆయుధాల ఉత్పత్తిని నిలపాలని వీరు అభిప్రాయపడినారు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయమునుండి హిందువు అనే పదము తొలగించడాన్ని తమపార్టీ వ్యతిరేకిస్తున్నదన్నారు.

నేడే చూడండి
శ్రవణపేయమైన పాటలతో కుటుంబములకు సందేశాన్నిచ్చే ఉత్తమ చిత్రం
శ్రీ పిక్చర్స్:

సహేలి

తా॥ ప్రదీప్‌కుమార్, కల్పన, విజయచౌదరి, రాజేంద్రనాథ్, సులోచనాచటర్జీ, బాబ్లు.
దర్శకత్వం: అర్జున్ హింగోరని
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనందజీ

రాయల్ హైదరాబాద్ — మనోహర్ సికింద్రాబాద్
ఆటలు: 8-30, 6-30, 9-30
మరియు స్టేట్-వరంగల్
—జగత్ పిక్చర్స్ రిలీజ్.

శనివారం
మహత్తరమైన సైనికగాథా చిత్రం

ప్యానిక్ ఇన్ బాంగ్‌కాక్

(టెక్నికలర్ - ఫాన్‌స్కోప్)
(O. S. S. 117)
(వయోజనులకు మాత్రమే)



తా: పైర్ ఎంజెలి, కెర్విన్ మాథ్యూస్, రాబర్టు హోసెన్.

నౌరంగ్-హైదరాబాద్
ఆటలు: 8-30, 6-30, 9-30
-విజయ రిలీజ్

శ్రీ గౌతులచ్చన్న శ్రీకాకుళం జిల్లా పర్యటన

శ్రీకాకుళం, నవం 17

స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ జి. లచ్చన్న రైతుసంఘాల పరిస్థితిని పరిశీలించుదృష్ట్యా ఈనెల 7 నుండి 14వరకు శ్రీకాకుళంజిల్లాను పర్యటించారు.

ముఖ్యంగా వర్షాభావంవల్ల నాటకపరిస్థితులేర్పడిన ప్రదేశాలను సందర్శించి బహిరంగ సభలలో ప్రసంగించారు.

18వ సంయుక్త వారం

బి ఆర్. ఫిల్మ్స్ మనోజ్ఞుల చిత్రం

పరదేశి



బసంత్ హైదరాబాద్ — అజంతా సికింద్రాబాద్
ఆటలు: 2-00, 6-00, 9-45.
మరియు సాదియా-వరంగల్
లిబర్టీ వాంబేడ్ — సింధ్ లాతూర్
మువీస్ (ప్రైవేట్ లిమిటెడ్) లిమిటెడ్

4వ సంయుక్త వారం



అశోక్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30
మరియు
మోహన్-నిజామాబాద్

నేడే ఆఖరు రోజు

నేడే చూడండి!



దీపక్-హైదరాబాద్
ఆటలు. 2-00, 5-30, 9-00

నేడే చూడండి — నేడే చూడండి

రాహత్ మహల్- ముషీరాబాద్

కీ॥ శే॥ హెచ్. యమ్. రెడ్డి సమర్పించిన
రోహిణి వారి: "ప్రతిజ్ఞ" (కొత్త ప్రింటు)
తా: సావిత్రి, గిరిజ, గుమ్మడి, శాంతారావు, రాజనాల, సత్యనారాయణ.
ఆటలు: 6-15, 9-15

రేపు మ॥ 11-30 గం. విడుదల

జెమినీ వారి మహత్తర తెలుగు చిత్రం

ఆడబ్రతుకు

దర్శకత్వం: వేదాంతం రాఘవయ్య
సంగీతం: విశ్వనాథన్ రామమూర్తి
పాటలు: సి. నారాయణరెడ్డి, ఆచార్య ఆత్రేయ
మాటలు: ఆచార్య ఆత్రేయ

దీపక్ - హైదరాబాద్ నటరాజ్ - సికింద్రాబాద్

రేపటినుండి ఆదివారం 21 వరకు రోజు 4 ఆటలు
ఉ॥ 11-30, 2-45, 6-00, 9-30

రాజరాజేశ్వరి-వరంగల్

రేపే మ॥ 12-30కు గొప్ప విడుదల

మానవతా దాస్య విముక్తి ఉద్యమ తుదిఘట్టంలో షేక్ ముక్తార్, ఎల్. విజయలక్ష్మి నటించిన పాత్రౌచిత్యాన్ని తిలకించండి

జుగల్ ప్రొడక్షన్స్: పైసలా

నిర్మాణం, దర్శకత్వం: జుగల్ కిషోర్
సంగీతం: ఉషాఖన్న

తా: షేక్ ముక్తార్, ఎల్. విజయలక్ష్మి, జుగల్ కిషోర్, హెలెన్, జగ్‌దీప్, జగ్‌దేవ్, నిరంజన్ శర్మ, శివన్:

లిబర్టీ బషీర్‌బాగ్, హై॥ ప్రకాశ్ మంగళ్‌హాట్, హై॥ అలంకార్ సికింద్రాబాద్

రేపటినుండి 21వ తేదీవరకు ప్రతిరోజు 4 ఆటలు:
12 30, 3-30, 6-30, 9-30

-దిల్షాద్ రిలీజ్

రేపే మ॥ 12-30 కు గొప్ప విడుదల

అతను మరణించలేదు!

"ప్యానిక్ ఇన్ బాంగ్‌కాక్" తరువాత సైన్స్ ఫి. ఎస్. ఎస్. 117 మిమ్ముల ఉత్తేజపరచే చిత్రం.

ఓ. ఎస్. ఎస్. 117 మరణించలేదు



ప్యాలెస్-హైదరాబాద్

రేపటి నుండి 21 వరకు ప్రతిరోజు 4 ఆటలు:
మ॥ 12-30, 3-30, 6-30, 9-30

అద్భుత ఆకర్షణ

పార్టీస్ ఆఫ్ "లారెల్ అండ్ హార్డీ"

-సీనియర్ ఫిలిమ్ ఎక్స్ఛేంజీ (మద్రాస్-2) రిలీజ్

జూలాజికల్ పార్కులో బాలల వేడుకలు

హైదరాబాద్, నవం 17

ఈనెల 14వ తేదీ బాలల దినోత్సవ సందర్భాన నెహ్రూ జూలాజికల్ పార్కులో 15,000మంది బాలలకు పైగా వన్యమృగాల ఆవరణల చుట్టూ మూగుతూ పడవలలో, గుర్రము, ఏనుగు, ఒంటె మొదలగు జంతువులపై స్వారీ చేసి ఆనందించారు-

పార్కులోనికి ప్రవేశము మరియు సవారీలు బాలలకు ఉచితముగా ఏర్పాటు చేయబడినవి-

ఈ సందర్భంలో కీర్తిశేషులు నెహ్రూ ప్రధాని ధ్యాయా చిత్రములనేకములు, యుద్ధ కృషికి సంబంధించిన చిత్రములు ప్రదర్శింపబడ్డాయి-

రాగ్‌రంగ్ కళా అకాడమీ కళాకారులు దేశభక్తి గీతాలుపాడుతూ బాలలలో ఉద్రేకతను రేకెత్తించారు.

నెహ్రూ జూలాజికల్ పార్కుకు సంబంధించిన విషయాలను పొందుపరిచిన ఒక బోర్డు కరపత్రాలు అరోజున పంచిపెట్టబడ్డాయి. ఆదివారం నాడు వన్య మృగ జీవితమును విశదీకరించు ఒక చలనచిత్రము ప్రదర్శింపబడెను.

ఆంధ్ర యువతీ మండలిలో రక్షణ ప్రదర్శన

హైదరాబాద్, నవం 17

ఆంధ్రా యువతీ మండలివారు బర్కత్‌పురాలో తమ ఆవరణయందు ఏర్పాటు చేసిన రక్షణ ప్రదర్శన నగరములోని అశేష జనాన్ని ఆకర్షిస్తున్నది.

14వ తేదీన 20,000పైగా ప్రజలు ఈ ప్రదర్శనను సందర్శించారు.

ఆంధ్రాప్రాంత సైన్యాధికారి బ్రిగేడియర్ జి.యం. సయీద్ ఈ ప్రదర్శనానికి ఈనెల 12న ప్రారంభోత్సవం జరిపారు.

18వ తేదీ రక్షణ మంత్రి ఈ ప్రదర్శనాన్ని సందర్శించి చాలా ప్రశంసించారు. 14వ తేదీ బాలల దినోత్సవం సందర్భాన ఈ ప్రదర్శనలో బాలలకుగాను ప్రత్యేక ఏర్పాట్లుచేయబడ్డాయి. ఆ దినము రక్షణ మంత్రిత్వశాఖకు విజ్ఞానశాస్త్ర సలహాదారుడు డాక్టర్ యస్. భగవంతం ఈప్రదర్శనను సందర్శించారు.

డా॥ భగవంతం బాలలనుద్దేశించి మాట్లాడుతూ మనము రాజకీయంగా స్వాతంత్ర్యాన్ని సంపాదించాము కాని స్వయం సమృద్ధిని సాధించి ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ఇంకనూ సంపాదించలేదని చెబుతూ దానికై మనమందరం సమైక్యతతో కృషి చెయ్యాలని ఉద్బోధించారు.

కీర్తిశేషులయిన మన ప్రియతమ నాయకుడు జవహర్‌లాల్ నెహ్రూ బాలలకు ఆదర్శ పరిస్థితులు ఏర్పరచాలని కోరారు. కాని ఆయనను కోల్పోవడముతో ఇకమీదట అట్టి పరిస్థితులు ఏర్పడుట సందేహాస్పదమైంది. ఈరక్షణ ప్రదర్శనను ఏర్పాటు చేసినందుకు ఆయన ఆంధ్ర యువతీ మండలి వారిని ప్రశంసించారు.

మండలి అధ్యక్షురాలు రాణి జె. సరళాదేవి, రాష్ట్ర మహిళల రక్షణ సంఘ చైర్మన్ శ్రీమతి రాఘవమ్మ ప్రభృతులు ఈ ప్రదర్శన విజయవంతంగా ఏర్పాటు చేయుటలో శ్రమకృషి చేశారు.

ఈ ప్రదర్శనలో విమాన విధ్వంసక తుపాకులు, టాంకులు, స్టెన్ తుపాకులు, వివిధ రకములకు చెందిన విమానాల నమూనాలు, రాడార్ పరికరాలు సిగ్నలింగ్ వైర్‌లెస్ ట్రాన్స్‌మిటర్లు ఇంకా ఇతర రక్షణ సామగ్రి ప్రదర్శింపబడింది పశుసంవర్ధకశాఖవారు వ్యవసాయ శాఖవారు వారి ప్రదర్శన శాలలను కూడా ఇచ్చుట ఏర్పాటు చేశారు. వీటి అభివృద్ధి కూడ రక్షణ కృషికి మద్దతునిస్తుంది కాన ఇవి కూడా ఈ రక్షణ ప్రదర్శనలో ప్రదర్శింపబడ్డాయి.

ప్రస్తుత కాటకస్థితిలో లెవీ సమంజసం కాదు

ప్రతిపక్షనాయకుడు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు అభిప్రాయం

హైదరాబాదు, నవం 17

ప్రతిపక్షనాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ప్రభుత్వం నేరుగా రైతులవద్ద నుండి ధాన్యసేకరణ చేసి వారే ఆహారధాన్యాల వ్యాపారాన్ని నిర్వహించాలని, లేవీయెడల లెవీపద్ధతి నుండి మినహాయింపబడిన మూడు జిల్లాలలోవలె రాష్ట్రమంతట బియ్యపు మిల్లుల యజమానులద్వారా ధాన్య సేకరణచెయ్యాలని ఒక ప్రకటనచేశారు.

అనేకచోట్ల వర్షాభావంవల్ల కాటక పరిస్థితులు ఏర్పడినందున లెవీ పద్ధతి రైతులకు ఎసలేని ఇబ్బందులనుకలిగించవచ్చునని తోచుచున్నదని ఆయన అన్నారు. ఈపద్ధతిమూలముగా అసమీతి ప్రబలి రైతులు బలవంతపెట్ట బడవచ్చునని వారుచాల భయపడుతున్నారని కూడా ఆయన అన్నారు.

ఈ భయాందోళనవల్లనే రైతులు ఈ లెవీ పద్ధతిని మార్చాలని ప్రభుత్వాని ఒత్తిడి చేస్తున్నారని ఆయన అన్నారు.

ఖాదీబోర్డులో నెహ్రూ జయంత్యుత్సవం

హైదరాబాదు, నవం 17

ఖాదీబోర్డు కార్యాలయంలో 14వ తేదీన నెహ్రూ జయంత్యుత్సవాలు జరిపారు. కార్యదర్శి శ్రీనారాయణప్ప ఈ సందర్భంలో మాట్లాడుతూ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల ప్రముఖ పాత్రను గూర్చి విశదీకరిస్తూ భారతదేశంలో దారిద్ర్యాన్ని తొలగించుటకు ఇవే శరణ్యమని వక్కాణించారు.

చాదర్‌ఘాట్‌లో

నగర కాంగ్రెసు సంఘ ఆధ్వర్యాన 14వ తేదీ శాలిబండ్‌కు సమీపముగా చాదర్‌ఘాట్ వద్ద నెహ్రూ జయంత్యుత్సవాలు జరుపబడ్డాయి. నగర కాంగ్రెస్ సంఘాధ్యక్షుడు శ్రీ ఎ.రం సత్యనారాయణ సమావేశానికి అధ్యక్షత వహించారు. సమావేశంలో అనేక ప్రముఖులు ప్రసంగించారు.

శ్రీ సత్యనారాయణ తన అధ్యక్షోపన్యాసంలో 1962లో చైనా దురాక్రమణ తదుపరి శ్రీ నెహ్రూ మన దేశాన్ని సైనికంగా పటిష్ఠం చేశారని, ఆయన నిర్మించిన పంచవర్ష ప్రణాళికలు మన ఆర్థికాభివృద్ధికి తోడ్పడ్డాయని, కాబట్టే పాకిస్తాన్ దురాక్రమణను ఇండియా విజయవంతంగా ఎదుర్కొనగలిగిందని విశదీకరించారు. మనము నెహ్రూ అడుగుజాడల్లో నడిచి దేశాన్ని మరింత పటిష్ఠం చెయ్యాలని ఆయన ఉద్బోధించారు.

ఆర్.టి.సి. కాలనీ

రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ కాలనీ పంచేమ సంఘం ఆధ్వర్యాన ఈ కాలనీలో 14వ తేదీన బాలల దినోత్సవం జరిపారు.

శ్రీ సి.ఎన్. రావు జాతీయ పతాక వందన కార్యక్రమం జరిపిన తర్వాత బాలలకు మిఠాయి పంచిపెట్టడమైంది.

ముషీరాబాద్ కార్మిక సంక్షేమ కేంద్రం

నెహ్రూ జన్మదినోత్సవ సందర్భాన ముషీరాబాద్ కార్మికసంక్షేమకేంద్రం వద్ద బాలల దినోత్సవం జరుపబడింది. ఒక చిన్నబాలుడు నెహ్రూ ధ్యాయాచిత్రాన్ని ఆవిష్కరించాడు. బాలలు వద్యపఠన పోటీలో పాల్గొన్నారు నాట్య, నృత్య ప్రదర్శన చేశారు. జాతీయ గీతముతో సభ ముగిసింది.

ఫతేదర్వాజాలో నెహ్రూజయంతి

హైదరాబాదు, నవం 17

సుభాష్‌క్లబ్ ఫతేదర్వాజా ఆధ్వర్యమున నెహ్రూ జయంతి తేది 14-11-65 రాత్రి 8 గంటలకు డా॥ పి. నారాయణరెడ్డి అధ్యక్షతలో జరుపబడింది.

ఈ సందర్భమున సెక్రెటరి శ్రీ బి. రాధాకృష్ణ క్లబ్ యొక్క కార్యకలాపాల గూర్చి తెలియజేశారు.

శ్రీ వి. రాజు, చైర్మెన్ ఎ.పి. ఎస్.ఆర్.టి.సి.గారు ఆటల పోటీల్లో గెలుపొందినవారికి బహుమతులు అందించారు. శ్రీ టి.ఆర్. గుప్తగారు, శ్రీ సర్వర్‌సాబ్ ఈ సందర్భమున మాట్లాడిరి.

సుభాష్ క్లబ్ తరపు నుండి రూ. 521-00చెక్కు జాతీయ రక్షణ నిధికి మరియు రూ. 102-60పైసలు చెక్కు సైనిక సంక్షేమ నిధికిగాను శ్రీ వి. రాజుకు అందజేయబడినది. మొన్నటి పాక్ దురాక్రమణను నెదిరిస్తూ వీరస్వర్గమలంకరించిన ఫతేదర్వాజా వాస్తవ్యుడగు శ్రీశేఖ్ మహబూబ్ గారి సతీమణి శ్రీమతి ఫాతిమా బేగంకు రూ. 5లు సమర్పించబడినది.

డా॥ పి. నారాయణ్ రెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసములో ఐక్యమత్యంగా దేశీయుల దురాక్రమణ నెదుర్కొనుటకు మనమందరము సంసిద్ధులుగా ఉండాలని ఉద్బోధించారు.

శ్రీవిశ్వనాథకు సన్మానం

మహబూబ్‌నగర్, నవం 17

తేది 13-11-65నాడు సాయంకాలము 6గంటలకు సారస్వత సేవా సమితి మహబూబ్‌నగరం వారు శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారికి సన్మాన సమావేశం జరిపిరి. ఈ సభకు శ్రీ పి హన్మంతరావు యం. పి. అధ్యక్షత వహించిరి. ఇందు శ్రీ దివాకర్ల వేంకటావధానిగారు పాల్గొనిరి.

శ్రీ బి. రాఘవేంద్ర రావుగారు అహూతులకు స్వాగతము పల్కిరి.

శ్రీ చౌదూరి గోపాలరావు గారు సన్మానపత్రము సమర్పించి సన్మానము జరిపిరి.

శ్రీ డి. దివాకర్ల వేంకటావధాని గారు ప్రసంగిస్తూ శ్రీ విశ్వనాథవారి కవితా నైపుణ్యమును గురించి వివరముగా తెలిపిరి.

శ్రీ విశ్వనాథవారు ప్రసంగిస్తూ ఈనాడు తెలుగు పద్యంలోని స్వారస్యం గ్రహించే శక్తి పోయిందని ఇంగ్లీషు చదివి చవటలమై నామని టాగూరి భావాలే భావాలనే సిద్ధాంతము చేస్తున్నామని తెలుగు భాషలోని కవితా నైపుణ్యత చాలా ఉందని వక్కాణించిరి.

శ్రీ పి. హన్మంతరావుగారు ఉపన్యసిస్తూ శ్రీ విశ్వనాథగారు మహామహులని వారు మా జిల్లాకు రావడం మహా ఆనందమని నుడివిరి.

నెహ్రూ మాధ్యమిక పాఠశాలలో బాలల దినోత్సవం

సికింద్రాబాదు, నవంబరు 17

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ సంఘ చైర్మన్ శ్రీ టి. హయగ్రీవాచారి నెహ్రూ మాధ్యమిక పాఠశాలలో బాలలదినోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించి ఆటలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు కార్యదర్శి శ్రీ యన్-నారాయణరావు ప్రధాన అతిథిని ఆహ్వానించి పాఠశాల కార్యక్రమాన్ని విశదీకరించి తమ పాఠశాల భవనానికి శ్రీడాస్థలానికి విశ్వవిద్యాలయ పరిసరాల్లో భూమిని వేలాలను సంపాదించుటకు పాఠశాలాధికారులకు సహకరించునట్లుగా అతనిని అభ్యర్థించారు

శ్రీ హయగ్రీవాచారి బాలల దినప్రాముఖ్యతను గూర్చి విశదీకరించి నెహ్రూ ప్రబోధాలను విద్యార్థులు అనుసరించాలని ఉద్ఘాటించారు

ప్రధానోపాధ్యాయుడు వందన సమర్పణచేయగా విద్యార్థులు 28 - 48 రూపాయలు జాతీయ నిధికి విరాళముగా ఇచ్చారు

పాఠశాల విద్యార్థులు దాదాపు 800మంది పాఠశాలల పరిసర రోడ్లలో ఊరేగి ప్రాత బట్టలను సేకరించి వాటిని పేదవారికి పంచిపెట్టారు-

---

తంతి, తపాలా మండల ప్రధాన అధికారుల సమావేశం

న్యూఢిల్లీ, నవం 17

తంతి, తపాలా మండలాల ప్రధాన అధికారుల సమావేశం ఇక్కడ ఈనెల 24వ తేదీ నుంచి నాలుగు రోజులపాటు జరుగుతుంది. ఈ సమావేశంలో ఇతర విషయాలతో తంతి, తపాలాశాఖ విధులను మరింత ఉత్తమంగానిర్వహించేలా చేసే విషయంలోనూ, చిరు నామా తప్పుగా వాసిన, ఉద్దేశించిన వారు కాక ఇతరులు పుచ్చుకొన్నమని అర్థరహిత విషయంలోనూ తీసుకోవలసిన చర్యలను గురించి నిర్మాణ కార్యక్రమాలను మరింత శీఘ్రంగా అమలు జరపడానికి తీసుకోవలసిన చర్యలను గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు.

ప్రాంతీయ సైనికదళ దినోత్సవాలు

న్యూఢిల్లీ, నవం 17

ప్రాంతీయ సైనిక దళాల 16వ వార్షికోత్సవాలు దేశములో అన్ని ప్రాంతాలలోనూ ఈనెల 20వ తేదీన నిర్వహించబడతాయి. ఢిల్లీలో ఈ ఉత్సవము సందర్భముగా జరిగే విన్యాసాలలో 14 మంది ఆఫీసరు మరో 14 మంది జూనియర్ కమిషన్‌డు ఆఫీసర్లతోసహా మొత్తము సుమారు 400 మంది ప్రాంతీయ సైనికదళ ఉద్యోగులు పాల్గొంటారు. ఈనెల 28వ తేదీన ఎర్రకోటలో ప్రాంతీయ సైనికదళ ఉద్యోగులకు ఢిల్లీ మేయరు ఢిల్లీ పౌరులు పౌర సన్మానం జరుపుతారు- ఈసభకు ప్రధానమంత్రి రక్షణ మంత్రి కూడా హాజరు కావచ్చునని తెలుస్తున్నది.

జమ్మూ,కాశ్మీరు బాధితులకు విరాళం

కలకత్తా, నవం 17

జమ్మూ, కాశ్మీర్ బాధితులకై ఇక్కడి భారత రక్షణ సహాయకకమిటి వారు పదివేల రూపాయల విరాళాన్ని పంపారు. ఈ విరాళపు చెక్కును ఈ కమిటి చైర్మెన్ అతుల్యఘోష్ ఎం. పి. జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి జి. ఎం. సాదిక్‌కు అందచేశారు.

ఆకాశవాణి కార్మికుల కార్యక్రమాలు

సలహా సంఘాల సంయుక్త సమావేశం

హైదరాబాదు, నవం 17

ఈవేళ ఇక్కడ ఆకాశవాణి కేంద్రములో జరిగిన హైదరాబాదు, విజయవాడ, ఆకాశవాణి కేంద్రాలకూరూకు పారిశ్రామిక కార్మికుల కార్యక్రమాల సలహా సంఘాల సంయుక్త సమావేశములో ఈసంవత్సరం సెప్టెంబరు వరకు ప్రసారమైన కార్మికుల కార్యక్రమాలను సమీక్షించి వచ్చే మూడునెలలలో ప్రసారం చెయ్యడానికి నిర్ణయించిన కార్యక్రమాలను ఆమోదించారు. మనదేశంపై పాకిస్తాన్ దురాక్రమణ జరిగిననాటినుంచి దేశంలో అత్యవసర పరిస్థితులనుగురించి, ఈ విషయంపై తరుణంలో పారిశ్రామిక కార్మికులు నిర్వహించవలసిన పాత్రను గురించి వివరించే కార్యక్రమాలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో కార్మికులు నిర్వహించవలసిన బాధ్యతలను గురించి ఉద్బోధిస్తూ ప్రముఖ కార్మిక నాయకులుచేసిన ప్రసంగాలు ఆకాశవాణి మంచి ప్రసారం చేశారు. లోనను బిల్లు వంటి విషయాలపై కార్మికులకు సమగ్ర సమాచారం అందచెయ్యడం అవసరమని ఒక సభ్యుడు అభిప్రాయపడ్డారు,

1961నుంచి ఆకాశవాణినుంచి ఈ పారిశ్రామిక కార్మికుల కార్యక్రమాలు రోజూ మధ్యాహ్నం 12 గం. 30ని లనుంచి 1.00 వరకు 30 ని.ల పాటు ప్రసారం చేస్తున్నారు. ఈ ప్రసారసమయం సాయంత్రానికి మార్చాలన్న ఒక సూచనకు పారిశ్రామిక కార్మికులకు సంబంధించి అవసరమైన సమగ్ర సమాచారం అందవలసిన సమయం జాగ్రత్తగా పరిశీలించడం జరుగుతుందని ఈ సమావేశంలో సభ్యులకు తెలియచేయబడింది.

ఎయిడెడ్ ప్రయివేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం

హైదరాబాద్ నవం 17

ఎయిడెడ్, ప్రయివేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘ సర్వసభ్య సమావేశము గతశనివారం గ్రామర్ స్కూలులో జరుపబడింది. రాబోవు సంవత్సరానికి ఈ క్రింద పేర్కొన్నవారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు:

శ్రీయుతులు జి. సాధన్ అధ్యక్షుడు, మధుసూదన్ చతుర్వేది ఉపాధ్యక్షుడు, ఉడపాచార్ కార్యదర్శి, చాదేవప్రసాద్ సంయుక్త కార్యదర్శి యస్. యన్. లాహోతి కోశాధ్యక్షుడు.

శ్రీయుతులు పి. క్లారెన్సు, బి. జగన్నాథం, వి. డి. తిలక్ ఎ.యస్. రావు, ఖండేరావు రామచంద్ర ముండాడె, రతన్‌లాల్ పరేఖు, డాక్టరు కుమారి రత్నసుదర్శనం సభ్యులుగా ఎన్నుకోబడిరి

ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల రెండవ సమావేశం

తెలంగాణా ఎయిడెడ్, ప్రయివేటు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల కార్యనిర్వాహక సంఘం వారు డిసంబరు ఆఖరువారంలో వారి రెండవ సమావేశాన్ని జరపదలచారు. ఈసమావేశంలో వారు పాఠశాలలకు సంబంధించిన విద్యా విషయిక, యంత్రాంగ, ఆర్థిక పరిస్థితులను చర్చించదలిచారు.

ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులందరూ వారివారి సలహాలను లింగంపల్లి బాగ్‌లోని సృష్టి తుంగ బహుళార్థ ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. ఉడపాచారికి పంప ప్రార్థితులు.

సికింద్రాబాద్ బస్ డిపోలో

రేపు 19-11-65 ఉ॥ 10.0 గం॥

అడిషనల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఉత్తర్వు ప్రకారం ఎ. పి ఎస్. ఆర్. టి. సి. 14 రెడ్‌ఫోర్డు బస్సుల వేలం అమ్మకం.

జె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్
ఫోన్: 44111

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అటవీశాఖ

అటవీ మండలాధికారి
కార్యాలయము ఆదిలాబాదు

వేలము ప్రకటన

ఇందుమూలమున సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా ఆదిలాబాదు అటవీ మండలాధికారి ఆధ్వర్యములోనున్న 1966 సంవత్సరపు కలప, వంటచెఱకు, తంగేడు రేలపట్టల గణముల మరియు చనిపోయిన అరణ్య జంతువుల కొమ్ములు ప్రోగుచేయుటయొక్క వార్షిక వేలము ఆదిలాబాదు అటవీ మండలాధికారి లేక వారిచే అధికారము పొందిన యితరాధికారిచే ఆదిలాబాదు అటవీ మండల కార్యాలయావరణలో 28-11-1965 తేదీన ఉదయము 11-0 గంటలకు చేయబడును.

ఇతర వివరములు తెలుసుకొనదలచిన యెడల అటవీ మండలాధికారి ఆదిలాబాదు, వ్యక్తిగతంగా లేక తపాలా ద్వారా తెలుపగలరు.

ఎన్. జయరాం
అటవీ మండలాధికారి,
ఆదిలాబాదు మండలము.

నిలయము - ఆదిలాబాద్
తేది. 9-11-1965

Edited printed and published by N. Narotham Reddy M. A. for the Golkonda Publication Ltd Hyderabad A. P.

నేడు ఉదయం 10-45 గంటలకు

ప్రారంభోత్సవం

హోల్‌సేల్ కట్‌పీస్ క్లాత్ డిపో

డి. అశోక్‌కుమార్ & కంపెని

21-1-742, పటేల్ మార్కెట్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ వీధి,

హైదరాబాద్-2 (ఆం-ప్ర)

మఫత్‌లాల్ గ్రూప్

మరియు

ఇతర ప్రముఖ మిల్లుల గొప్ప స్టాక్‌తో

చెరికాట్ (షర్టింగ్ అండ్ సూటింగ్), పాప్లిన్, లాన్స్, క్యాంబ్రిక్స్, ఫుల్ వాయిల్స్ (లినోస్) మరియు అందమైన షేడ్స్‌లో చీరెలపీసులకు స్టాకిస్టు.

టెలిఫోన్: నెం. 42400

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

ప్రకటన

దిగువ నుదాహరించిన ఫర్నిచర్ సరఫరాకు సీల్డు కొటేషన్లు కోరబడుచున్నవి.

స్టీల్ ఫర్నిచర్:

(1) కప్-బోర్డ్స్, (2) మైనర్‌కప్ బోర్డ్స్, (3) టేబుల్స్, (4) ఆర్మ్స్‌తో కుర్చీలు, (5) ఆర్మ్స్ లేకుండావున్న కుర్చీలు, (6) స్టీల్ రాక్స్, (7) మడత టేబుల్స్, (8) మడత కుర్చీలు, (9) స్టూల్స్.

కొయ్య ఫర్నిచర్:

(1) కుర్చీలు, (2) టేబుల్స్, (3) బెంచీలు, (4) అలమరాలు, (5) అలమరాలు (గ్లాస్ తలుపులతో)

కొటేషన్లు స్వీకరించే ఆఖరు తేది. 25-11-65 సా॥ 4-00 గం. ఇతర వివరములు దారుషఫా హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం (సెంట్రల్ స్టేషనరీశాఖ) నుండి పొందవచ్చును.

బి. ఆర్. కపూర్
డిప్యూటి కమీషనర్.

రేపే మ॥ 12-15కు గొప్ప విడుదల

అందాలు చిందించే వినోదాత్మకమైన జంటతో కాశ్మీర్ దృశ్యాలతో చిత్రీకరించిన రమణీయ సన్నివేశాలు

రామానంద్ సాగర్ వారి:

* ఆర్జూ *

(ఈస్ట్‌మన్ కలర్)



నిర్మాత, దర్శకుడు: రామానందసాగర్
సంగీతం: శంకర్ జైకిషన్

తా: రాజేందర్‌కుమార్, సాధన, ఫిరోజ్‌ఖాన్, నజీమా, నజీర్‌హుసేన్, అచలసహదేవ్, ధుమల్, నానాపాల్సీకర్, మాలిక మరియు మహమూద్.

జమ్‌ఖుద్ హైదరాబాద్ ఆషా శాలిబండ మినర్వా సికింద్రాబాద్

రేపటినుండి ఆదివారం వరకు 4 ఆటలు: 12-15, 3-15, 6-15, 9-30

మరియు స్టేట్ బౌరంగాబాద్ లక్ష్మీ- గుల్బర్గా

—కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ రిలీజ్